## యువకుడి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్



హైదరాబాద్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : రోడ్డుపై కుప్పకూలి పడిపోయిన ఓ యువకుడి ప్రాణాలు కాపాడిన ట్రాఫిక్ కానిస్టేబుల్ రాజశేఖర్‌కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. యువకుడిని కానిస్టేబుల్ రక్షించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. శభాష్.. రాజశేఖర్ అంటూ నెటిజన్లు సైతం ప్రశంసలు కురిపించారు. ఇటు కానిస్టేబుల్ సమయస్ఫూర్తిపై పోలీసు ఉన్నతాధికారులు కూడా అభినందనలు తెలియజేశారు. సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర.. కానిస్టేబుల్ సమయస్ఫూర్తిని అభినందించి రివార్డు అందజేశారు. రాజశేఖర్‌ను సైబరాబాద్ ట్రాఫిక్ డిసిపి హర్షవర్ధన్, శంషాబాద్ ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాసనాయుడు, రాజేంద్రనగర్ ట్రాఫిక్ సిఐ శ్యాంసుందర్‌రెడ్డిలు అభినందించారు. పోలీసు ఉన్నతాధికారులు ప్రశంసలపై కానిస్టేబుల్ రాజశేఖర్ హర్షం వ్యక్తం చేశారు.

**అసలేం జరిగిందంటే..** ఉదయం ఎల్బీనగర్ ప్రాంతానికి చెందిన బాలరాజు అనే వ్యక్తి రాజేంద్రనగర్ సర్కిల్ అరంఘర్ చౌరస్తా వద్ద ఉన్నట్టుండి గుండెపోటుతో కుప్పకూలాడు. దీంతో అక్కడే విధుల్లో ఉన్న రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు చెందిన ట్రాఫిక్ కానిస్టేబుల్ రాజశేఖర్ పరుగున అక్కడకు చేరుకున్నాడు. అయితే అప్పటికే యువకుడి గుండె కొట్టుకోవడం ఆగినట్టు గుర్తించిన కానిస్టేబుల్ ఎంతో సమయస్ఫూర్తితో సీపిఆర్ చేశారు. కానిస్టేబుల్ అప్రమత్తతతో యువకుడి ప్రాణం నిలిచింది. సిపిఆర్ చేసిన వెంటనే యువకుడు తిరిగి ఊపిరితీసుకున్నారు. అనంతరం ఉన్నతాధికారుల సూచనల మేరకు వెంటనే అతడిని దగ్గరలోని ఆసుపత్రికి తరలించి వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. ప్రస్తుతం యువకుడు క్షేమంగా ఉన్నాడు. కాగా యువకుడు పడిపోయిన వెంటనే ఎంతో సమయస్ఫూర్తితో సిపిఆర్ చేసి ప్రాణాలు నిలబెట్టిన కానిస్టేబుల్ పట్ల ప్రశంసలు వెల్లువెత్తాయి.

## చిన్నారి మృతిపై అంబర్‌పేటలో కేసు నమోదు




హైదరాబాద్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : అంబర్‌పేటలో వీధికుక్కల దాడిలో మృతి చెందిన ఘటనపై స్థానిక పోలీసులు ఎట్టకేలకు కేసు నమోదు చేశారు. మూడు రోజుల పాటు లీగల్ ఒపీనియన్ తీసుకున్న తర్వాతే అంబర్‌పేట పోలీసులు శుక్రవారం కేసు వైపు అడుగేశారు. సీఆర్‌పిసి 174 సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. అయితే..కేసులో ఎవరినీ నిందితులుగా చేర్చలేదు. అంబర్‌పేటలో వీళధి కుక్కల దాడిలో నాలుగేళ్ల ప్రదీప్ ప్రాణాలు కోల్పోయిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారిన విషయం తెలిసిందే. మరోవైపు ఈ ఉదంతాన్ని మీడియా కథనాల ఆధారంగా సుమోటోగా తీసుకున్న కోర్టు..గురువారం విచారణ సందర్భంగా జిహెచ్ఎంసి తీరుపై ఆగ్రహం వెల్లగక్కింది.

**కుక్కలతో తిప్పలు.. గంటకు 416 ఫిర్యాదులు**

నగరంలో కుక్కల బెడద రోజురోజుకూ ఎక్కువవుతోంది. దీంతో జిహెచ్ఎంసి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. కేవలం 36 గంటల్లోనే 15 వేల ఫిర్యాదులు వచ్చాయి. ఈ లెక్కన చూసుకుంటే జిహెచ్ఎంసి గంటకు 416 ఫిర్యాదులు అందుకుంది. అంబర్‌పేట బాలుడి ఘటన తర్వాత సిటీలో కుక్కల సమస్య మరింత తీవ్రమైంది. ఈ క్రమంలో గడిచిన రెండు, మూడు రోజులుగా తమ ప్రాంతంలో కుక్కల సమస్యపై నగరవాసులు జిహెచ్ఎంసికి ఫిర్యాదులు చేస్తున్నారు. జిహెచ్ఎంసిలోని 30 సర్కిళ్ల పరిధిలో ప్రతిరోజు 10 ఫిర్యాదులను సిబ్బంది అటెండ్ చేస్తున్నారు. అంటే రోజుకు అధికారులు 300 ఫిర్యాదులు మాత్రమే పరిష్కరిస్తున్నారు. ఐదు ప్రాంతాల్లో ఆపరేషన్లు చేసేందుకు జిహెచ్ఎంసి షెల్టర్ హోమ్స్ ఉన్నా డైలీ 150 ఆపరేషన్లు మాత్రమే చేస్తుండడంతో సిటిజన్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఎమ్మెల్యే సాయన్న కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి మోత్కుపల్లి


ఎమ్మెల్యే సాయన్న కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు తదితరులు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే జి.సాయన్న మరణం యావత్తు దళిత సమాజానికి తీరనిలోటని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు తెలిపారు. శుక్రవారం కార్ఖానలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సాయన్న కుటుంబ సభ్యులు సాయన్న సతీమణి గీత, కూతుర్లు నమ్రత, నివేదిత, లాస్య నందితలను పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కంటోన్మెంట్ ప్రజలకు సాయన్న ఎనలేని సేవలు చేయడంతోనే 5 సార్లు ఎమ్మెల్యేగా గెలిచాడన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గంగారామ్, ముప్పిడి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## జిమ్ చేస్తుండగా కానిస్టేబుల్ మృతి

కంటోన్మెంట్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: జిమ్ చేస్తుండగా ఓ కానిస్టేబుల్ మృతి చెందిన సంఘటన మారేడ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ నేతాజీ తెలిపిన వివరాల ప్రకారం మోండా మార్కెట్ యాదయ్య నగర్ న్యూ గ్యాస్ మండిలో నివాసం ఉంటున్న విశాల్ (24) 2020 బ్యాచ్‌లో కానిస్టేబుల్‌గా ఎంపికైన విశాల్ ఆసీఫ్ నగర్ పోలీసుస్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. అయితే ప్రతి రోజు విశాల్ మారేడ్‌పల్లి జిమ్‌కు వెళ్తుంటాడు. గురువారం రాత్రి జిమ్ చేస్తుండగా కుప్పకూలిపోయాడు. వెంటనే విశాల్‌ను 108కు కాల్ చేసి సికింద్రాబాద్ ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. ఈ కేసును మారేడ్‌పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్‌టిసీ బస్సులో బంగారం వ్యాపారిని బెదిరించి పది లక్షల నగదును దోచుకెళ్లిన దుండగుడు

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : ఆర్‌టిసీ బస్సులో ప్రయాణం చేస్తున్న ఓ బంగారం వ్యాపారాన్ని గుర్తు తెలియని దుండగుడు బెదిరించి బ్యాగులో ఉన్న పది లక్షల రూ పాయల నగదును దోచి కెళ్లిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ డిఐ పవన్ కుమార్ ప్రకారం.. నారాయణపేట్‌కు చెందిన శివ (28) బంగారం వ్యాపారి. కాగా శుక్రవారం శివ నారాయణపేట్ నుంచి ఆర్‌టిసీ బస్సులో వ్యాపారం నిమిత్తం హైదరాబాద్ వస్తున్నాడు. బంగారం కొనుగోలు చేయటానికి బ్యాగులో పది లక్షల రూపాయల నగదును పెట్టుకున్నాడు. పోలీస్ ఆకాడమీ సమీపంలోని హాసన్‌నగర్ ప్రాంతానికి బస్సు రాగానే గుర్తు తెలియని దుండగుడు వాహనాన్ని బస్సుకు అడ ంగా పెట్టి బస్సులోకీ ఎక్కాడు. వ్యాపారి శివ కంట్లో కారం చల్లి అతని వద్ద ఉన్న పది లక్షల రూపాయల నగదు బ్యాగును లాక్కుని వెళ్లి పోతుండగా అడ్డగించిన కండక్టర్‌ను నెట్టి వేశాడు. వ్యాపారి శివ బస్సు దిగి దొంగను పట్టుకోవటానికి ప్రయత్నించాడు. దుండగుడు తన వద్ద కత్తితో శివపై దాడి చేయటంతో వెనుకకు తగ్గాడు. అక్కడ నుంచి దుండగుడు పారిపోయాడు. బాధితుడు శివ కుమార్ ఫిర్యాదు మేరకు రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని అన్ని కోణాలు నుంచి దర్యాప్తు చేస్తున్నారు.

### యువతిని పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన పెళ్లి కొడుకు అరెస్ట్

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : ఓ యువతిని పెళ్లి చేసుకుంటానని మోసం చేసి మరో యువతితో వివాహం చేసుకోవటానికి సిద్దమైన యువకుడిని మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ మధు కథనం ప్రకారం.. లక్ష్మీగూడ ప్రాంతానికి చెందిన పృధ్వి (24) స్థానికంగా ఉన్న ఓ యువతిని (24) ప్రేమించాడు. పెళ్లి చేసుకుంటానని పృధ్వి ఆమెను మోసం చేశాడు. గత కొద్ది రోజులుగా పృధ్వి తప్పించుకు తిరుగుతున్నాడు. కాగా అజీజ్‌నగర్‌కు చెందిన ఓ యువతితో శుక్రవారం పృధ్వికి వివాహం జరగవలసి ఉంది. ఈ విషయమై ఐశ్వర్య అనే యువతి మైలార్‌దేవ్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని పృధ్విని శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## స్వరలయరాగ జతుల విన్యాసాల సమ్మేళనం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: ప్రొఫెసర్ శ్రీదేవి ఎన్టీఆర్ తన సహనటీమణులతో కలిసి నటించిన పౌరాణిక చిత్రాల్లోని పాటలను వరలక్ష్మి, గాయత్రిలతో కలిసి నర్తించి రసజ్ఞులైన కళాప్రియులను మంత్రముగ్దులను చేశారు.

హైదరాబాద్ వార్త



పత్తాలేని అధికార యంత్రాంగం.. ప్రజారోగ్యంతో ముడపడి ఉన్న నీళ్ల వ్యాపారంపై తరుచూ తనిఖీలు నిర్వహించాల్సిన అధికారులు కాసులకు దాసోహమై ప్రజల ప్రాణాలనే ఫణంగా పెడుతున్నారు. అక్రమ దారిలో ప్లాంట్ల యాజమాన్యాలు ఎరవేసే డబ్బులకు కక్కుర్తిపడి అటువైపు చూడకుండానే అన్నీ సక్రమంగా ఉన్నాయంటూ చేతులు దులుపుకుంటుండటంతో ప్రజలు రోగాలపాలవుతున్నారు. ఇబ్బడి ముబ్బడిగా అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన నీటిప్లాంట అను తనిఖీ చేసి వాటి ఆట కట్టించాల్సిన అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తు న్నాయి. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# "మినరల్" దందా షురూ..!

**వేసవి నేపథ్యంలో పుట్టగొడుగుల్లా వాటర్‌ప్లాంట్లు**
**బోరు నీటినే ప్యూరిఫైడ్ చేసి విక్రయిస్తున్న వ్యాపారులు**
**నాణ్యతలేమితో ప్రజారోగ్యంతో చలగాటం**
**చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం**



హైదరాబాద్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: వేసవి వచ్చిందంటే చాలు నగరంలో మినరల్‌వాటర్ పేరుతో కోట్లలో వ్యాపారం జరుగుతోంది. అయితే మినరల్ వాటర్ పేరు చెప్పి అమ్మకాలు చేసే నీటిలో మినరల్స్ మాట దేవుడెరుగు కనీసం తాగడానికి పనికొచ్చేపరిస్థితి కూడా లేదని నిపుణులు చెబుతున్నారు. కేవలం బోరు నీటిని ప్యూరిఫయర్ల ద్వారా శుద్ధిచేసి విక్రయాలు జరుపుతున్నారు. ప్యూరిఫయర్ల ద్వారా నీటిలో ఉండే బ్యాక్టీరియా తొలిగిపోదని అధికారులు చెబుతున్నారు. అయినా వాటినే ఎంచక్కా అమ్మేస్తున్నారు. నగరంలో వివిధ రకాల పేర్లతో ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్( దీనిని కొందరు తయారీ దారులు మినరల్ వాటర్ అంటున్నారు)ను విక్రయిస్తున్నారు. వీటిలో నాణ్యత లేకపోవడంతో డయేరియా, జాండీస్ వంటి ప్రమాదాలకు గురయ్యే ప్రమాదం పొంచిఉంది. వేసవి కాలంలో ఒక్క హైదరాబాద్ నగంలోనే రోజుకు దాదాపు 7కోట్ల నీటివ్యాపారం జరుగుతున్నట్లు అంచనా వేస్తున్నారు. నగరశివారు ప్రాంతాలైన చర్లపల్లి, మల్లాపూర్, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, కాటేదాన్, రాజేంద్రనగర్, హాయత్‌నగర్, వనస్థలిపురం, మియాపూర్ తదితర ప్రాంతాల్లో రోజురోజుకూ వాటర్‌ప్లాంట్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. ఇప్పటివరకు గ్రేటర్‌లో సుమారు 2వేలకు పైగా వాటర్‌ప్లాంట్‌లు కొనసాగుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. మినరల్ వాటర్ పేరుతో మార్కెట్లో లభించే నాణ్యత లేని బాటిల్‌వాటర్‌ను తాగడం వల్ల వివిధ రకాల వ్యాధుల బారిన పడే అవకాశం అధికంగా ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. కాలుష్యపు నీటితోనే అధికశాతం వ్యాధులు వస్తున్నాయని తెలుపుతున్నారు. పైకి స్వచ్ఛతతో ఉన్నట్లు కనిపించినా అందులో బాక్టీరియా ఉంటున్నట్లు ఐపిఎం అధికారులు పరీక్షల్లో స్పష్టమవుతోంది. ఇటువంటి నీటిని తాగడం వల్ల ఎసిడిటీ సమస్యలు డయేరియా, జాండీస్ వంటివి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. అధిక శాతం ప్లాంట్‌లు బోరునీటినే వినియోగిస్తున్న నేపథ్యంలో అందులో ఫ్లోరైడ్ పాళ్లకూడా కనిపిస్తుననట్లు తెలుపుతున్నారు. నిర్ణీత ప్రమాణాల కంటే ఫ్లోరైడ్ అధికంగా ఉన్నా ప్రమాదమే..లీటర్ నీటిలో 1మిల్లీ గ్రాము కంటే తక్కువగా ఉండాలి. కానీ ప్రస్తుతం మార్కెట్లో విక్రయించే నీటిలో ఇవేవీ ప్రమా ణాలకు సరిపోయేంత ఉండటంలేదని అంటున్నారు.

**నాసిరకం డబ్బాలలతో సరఫరా..** బీఐఎస్ ప్రమాణాల ప్రకారం నీటిని నింపే డబ్బాలు ,క్యాన్లు పాలిథిన్, పాలి వినైల్ క్లోరైడ్, పాలి ప్రొపిలిన్‌తో తయారైన వాటినే వినియోగించాలి. కానీ ధర ఎక్కువవుతుందనే కారణంతో నాసిరకం డబ్బాలలో నీటిని సరఫరా చేస్తున్నారు. ఈ తరహా ప్లాస్టిక్ బాటిల్స్‌లో బ్యాక్టీ రియా త్వరగా వృద్ధి చెందేందుకు అస్కారం ఉంటుందని వైద్యులు తెలుపుతున్నారు. పునర్వినియోగించే ప్లాస్టిక్ డబ్బాలను బీపీఏ ఫ్రీ ప్లాస్టిక్‌తో తయారు చేయాలి. ఇవన్నీ తెలియని వినియోగదారులు నీటిపేరుతో అనారోగ్యాన్ని కొనుగోలు చేస్తున్నారని అంటున్నారు.

**పాటించాల్సిన నిబంధనలు..**

నిజంగా ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్‌ప్లాంట్‌లను ఏర్పాటు చేయాలంటే తప్పని సరిగా బీఐఎస్‌నుండి లైసెన్స్ పొందాల్సి ఉంటుంది. తయారు చేసే కంపెనీ చిరునామా ఏపద్దతిలో నీటిని శుద్ధిచేస్తున్నారన్న దానిని కచ్చితంగా ప్యాకింగ్‌పై ముద్రించాల్సి ఉంటుంది. నీటిని నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా శుద్ధి చేయాల్సి ఉంటుంది. నిబంధనల ప్రకారం ప్లాంట్ ఏర్పాటు చేయాలంటే సుమారు 30లక్షల ఖర్చు అవుతుంది. కానీ కేవలం 3-4లక్షల ఖర్చుతోనే వీటిని ఏర్పాటు చేస్తున్నారు. బీఎస్ఐ లైసెన్సగల వాటర్ ప్లాంట్‌లో అధికారులు నెలకు కనీసం రెండుసార్లైనా తనిఖీలు నిర్వహించాలి. నీటిని శుద్ధి చేసే యంత్రాలు, విశాలమైన గదులు, ల్యాబ్ టెక్నీషియన్లు, మైక్రోబయాలజిస్ట్‌లను సమకూర్చుకోవాలి.

## పచ్చని ప్రకృతి ప్రజలను కాపాడుతుంది

**బోన్సాయ్ మొక్కల పెంపకంపై మన దేశంలో 50 ఏళ్లుగా విస్తృత ప్రచారం**
**అవధూత దత్తపీఠం మైసూరు ఉత్తర అధికారి శ్రీదత్త విజయానందతీర్థ**







బేగంపేట ఫిబ్రవరి 24,ప్రభాతవార్త : పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని,ప్రకృతిని కాపాడినట్లైతే అది ప్రజలను కాపాడుతుందని, అవధూత దత్తపీఠం మైసూరు ఉత్తర అధికారి శ్రీదత్త విజయానందతీర్థ అన్నారు. సౌందర్య శోభ కలిగిన అంతర్జాతీయ బోన్సాయ్ సమ్మిట్‌ను బేగంపేట లోని ఓ హోటల్లో నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ దత్త విజయానంద తీర్థ స్వామి ముఖ్య అతిథిగా విచ్చేసి బోన్సాయ్ మొక్కల ఉచిత ప్రదర్శన ను ప్రారంభించారు. ఫ్రెండ్స్ బోన్సాయ్ సోసైటీ నేతృత్వంలో అప్పారావు,శ్రీదేవి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బోన్సాయ్ మొక్కల పెంపకం దారులు, పర్యావరణ ప్రేమికులు హాజరయ్యారు. ఈ సందర్భంగా దత్త విజయానంద తీర్థ స్వామి మాట్లాడుతూ బోన్సాయ్ అనేది జపాన్ వంటి దేశాలలో ఎన్నో ఏళ్లుగా ప్రసిద్ది చెందిందన్నారు. 50సంవత్సరాలుగా మన దేశంలో కూడా బోన్సాయ్‌పై విస్తృత ప్రచారం జరుగుతుండటమే కాకుండా ఆచరణలో ఉందన్నారు. బోన్సాయ్ ద్వారా అన్నిరకాల చెట్లను మనం కాపాడుకోగలమన్నారు. బోన్సాయ్ మొక్కల ద్వారా మూలికల్ని ఔషదాలను తీసుకోగలమని స్వామిజీ పేర్కొన్నారు. 40ఏళ్లుగా ఫ్రెండ్స్ సొసైటీ పేరుతో అప్పారావు దంపతులు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. పర్యావరణం మీద ప్రతి ఒక్కరూ ప్రేమను పెంచుకోవాలన్నారు. తెలంగాణా ప్రభుత్వం కూడా హరిత హారం పేరుతో పర్యావరణం మీద ప్రేమతో మొక్కల్ని పెంచుతుందన్నారు. పర్యావరణాన్ని కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుందన్నారు. పడతికి బొట్టు అందం, ప్రగతికి చెట్లు అందం, అని పెద్దలు చెపుతారన్నారు. ఈ కార్యక్రమం ప్రేమతో చెట్లను పెంచాలి అనే ప్రోత్సాహాన్ని ఇచ్చే కార్యక్రమం అన్నారు. మైసూర్‌లో 600 రకాల బోన్సాయ్ చెట్లతో కిష్కింద మూలికా బోన్సాయ్ గార్డెన్‌ను నెలకొల్పడం జరిగిందన్నారను. హృషి కేష్‌లో రహీబుడు అనే రుషి తపస్సుకు మెచ్చి విష్ణుమూర్తి ప్రత్యక్షమై అక్కడ ఉన్న పెద్ద మామిడి చెట్టును మరగుజ్జు చెట్టుగా మార్చారని, దీని ప్రకారం బోన్సాయ్ చెట్టును విష్ణుమూర్తి సృష్టించా రన్నారు.

**అలరించిన స్టాల్స్..** బోన్సాయ్ సమ్మిట్ కారణంగా హోటల్ లో ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శకులను ఎంతగానో ఆకర్షించాయి. వివిధ రకాలైన గార్డెనింగ్ చెట్లతో పాటు వివిధ రకాలైన చెట్లు అందుబాటులో ఉంచారు. అపార్ట్‌మెంట్ కల్చర్‌లో జీవించే వారికి ప్రశాంతమైన వాతావరణాన్ని అందించేందుకు ఇక్కడ రూ 200నుంచి రూ 2000ల వరకు చెట్లను అందుబాటులో ఉంచారు. ఈ ప్రదర్శన 24.25.26తేదీలలో ఉదయం గం 10ల నుంచి సాయంత్రం గం 7ల వరకు అందుబాటులో ఉండనుంది. ఈ ప్రదర్శన ఏర్పాటు చేసిన అప్పారావు,శ్రీదేవి దంపతులను స్వామిజీ అభినందించారు.

## కంటోన్మెంట్ బోర్డు ఎన్నికల షెడ్యూల్ ఖరారు



కంటోన్మెంట్ బోర్డు సమావేశంలో అధ్యక్షుడు బ్రిగేడియర్ సోమ శంకర్, సిఈఓ మధుకర్ నాయక్, సివిలియన్ నామినేటెడ్ మెంబర్ రామక్రిష్ణ

కంటోన్మెంట్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఎన్నికల షెడ్యూల్ ఖరారు అయినట్లు బోర్డు అధ్య క్షుడు బ్రిగేడియర్ కె.సోమశంకర్ తెలిపారు. శుక్రవారం బోర్డు కార్యాలయంలో ఎన్నికల షెడ్యూల్ ఖరారుపై నసిఈఓ డి.మధుకర్ నాయక్, సివిలియన్ నామినేటెడ్ మెంబర్ జె.రామక్రిష్ణల సమక్షంలో జరిగిన సమావేశంలో బోర్డు పాలకమండలి ఎన్నికలపై అంశాలపై వివరాలు సేకరించారు. వచ్చే నెల 4వ తేదీనలోపు కొత్త ఓటర్ల నమోదుకు అవకాశం కల్పించారు. అదే విధంగా మార్చి 28,29 తేదీల్లో నామినేషన్లు, ఏప్రిల్ 6వ తేఈన అభ్యర్థుల ఉప సంహరణ, 10వ తేదీన అయా వార్డులలో ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులకు ఎన్నికల గుర్తుల కెటాయింపు జరుగుతుందన్నారు. ఈ ఎన్నికలు రాజకీయ పార్టీలకు అతీతంగా ఎన్నికలు జరుగుతాయి. ఏప్రిల్ 30న ఎన్నికలు జరుగుతాయి. గతంలో కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు ఏ విధంగా జరిగాయో వాటి నియమ నిబంధనల ప్రకా రం ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. 1,3,4,7 జనరల్ వార్డులుగా, 2,5.6 వార్డులను మహిళలకు, 8 వార్డును ఎస్సీలకు రిజర్వ్‌డ్ చేసినట్లు ప్రకటించారు. శుక్రవారం 24వ తేదీ నుంచి సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఎన్నికల కోడ్ అమల్లో వచ్చినట్లు బ్రిగేడియర్ సోమశంకర్, సిఈఓ మధుకర్ నాయక్‌లు తెలిపారు.

## కొత్తపేటలో మరో బాలుడుపై కుక్కల దాడి

కుక్కల స్వైర విహారం
పట్టించుకోని వెటర్నరీ అధికారులు
రిషి గాయం మానక ముందే మరో బాలుడిపై దాడి
విద్యార్థికి చికిత్స చేయించిన కార్పొరేటర్
జంతు ప్రేమికులమంటూ తిను పదార్థాలు
పెట్టే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్




సాయిదీక్షిత్ కాలుకు గాయమైన దృశ్యం

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:కుక్కల దాడులతో ప్రజలు బెంబేలెత్తిపోతున్న అధికార యంత్రాంగం నిర్లక్ష్యాన్ని వీడడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక ఘటనలు చోటు చేసుకున్నప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు పత్రికా ప్రకటనలకే పరిమితం అవుతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొత్తపేట డివిజన్ మారుతీ నగర్‌లో మూడు రోజుల క్రితం రిషి(4)అనే చిన్నారిని కుక్కలు వెంబడించిన తీవ్రంగా గాయపరిచాయి. ఆ ఘటన మరువకముందే శుక్రవారం డివిజన్‌లోని మోహన్‌నగర్ జనప్రియలో నివాసం ఉంటూ ప్రైవేటు ఉద్యోగాలు చేసే దేవా, కుసుమ కొడుకు సాయిదీక్షిత్(9) మూడవ తరగతి చదువుతున్నాడు. స్కూలు నుంచి ఇంటికి తిరిగి వస్తుం డగా సాయంత్రం సాయి దీక్షిత్‌ను కుక్కలు వెంటపడి గాయపరిచాయి. అక్కడే ఉన్న స్థానికులు రాళ్లతో కొట్టడంతో కుక్కలు పారిపోయాయి. ఈ దాడిలో సాయిదీక్షిత్‌కు కాలుకు తీవ్ర గాయం అయింది. సమాచారం తెలియడంతో కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్‌కుమార్, కాలనీ వర్కింగ్ ప్రెసిడెంట్ అశ్విన్‌సింగ్, నాయకులు సుందర్, తిరుమల్, శాంతి, వసంత, దుర్గాలు వెంటనే అప్రమత్తమై విద్యార్థిని ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. విద్యార్థిని గాయపరిచే సమయంలో స్థానికులు గమనించడంతో పెద్ద ప్రమాదం నుంచి కాపాడగలిగారు. ఈ ప్రాంతంలో గుంపులు గుంపులుగా కుక్కలు స్వైరవిహారం చేస్తూ ఎక్కడో ఒకచోట చిన్నారులపై దాడికి పాల్పడుతూనే ఉన్నాయి. ఇంత జరుగుతున్నా జిహెచ్ఎంసి వెటర్నరీ వైద్యులు మాత్రం ఈ ప్రాంతంలో అసలు కుక్కలేలేవు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఎన్ని ఫిర్యాదులు చేసినా సిబ్బంది ఇలా వచ్చి అలా వెళ్ళిపోతున్నారే తప్ప అధికారులు మాత్రం క్షేత్రస్థాయిలో పర్యటించకపోవడం పట్ల కాలనీవాసులు మండిపడుతున్నారు. ప్రజలప్రాణాలు పోతున్న అధికారులకు పట్టదా అని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు.

**పదార్థాలు పెట్టడం వల్లే..** ముఖ్యంగా కొందరు జంతు ప్రేమికులమంటూ ఇంట్లోని పాసిపోయిన పదార్థాలు వీది కుక్కలకు పెట్టడంతో ఆయా ప్రాంతాలలో కుక్కలు పెద్దఎత్తున గుంపులుగుంపులుగా చేరుతున్నాయని కాలనీవాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కుక్కలకు పదార్థాలు పెట్టడం వల్లే ఎప్పుడు లేనివిధంగా కుక్కలు పెద్దఎత్తున కాలనీలోకి వస్తున్నాయని దీంతో చిన్నారులు స్కూలుకు వెళ్లొచ్చే విద్యార్థులు, మహిళలు, వాహన శోధకులను వెంబడించి గాయపరుస్తున్నాయని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తిను పదార్థాలు పెట్టే వారిపై చర్యలు తీసుకోవాలని కూడా కాలనీవాసులు అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

## దక్షిణమధ్య రైల్వే జోనల్ రైల్వే యూజర్స్ కమిటీ సభ్యుడిగా కొల్లి నాగేశ్వరరావు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: దక్షిణమధ్యరైల్వే జోనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ సభ్యుడిగా(జెడ్ఆర్‌యుసిసి) అఖిలభారత వికలాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావును నియమిస్తూ రైల్వే జనరల్ మేనేజర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు శుక్రవారం కొల్లినాగేశ్వరరావు ఉత్తర్వులను అందుకున్నారు. గత 24 సంవత్సరాలుగా వికలాంగుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తూ ఎన్నో ఉద్యమాలకు నాయకత్వం వహించడంతో పాటు గతంలో కేంద్ర సామాజిక న్యాయమంత్రిత్వ శాఖ సభ్యుడిగా, పలు కేంద్ర ప్రభుత్వ కమిటీల్లో రాష్ట్ర కమిటీ సభ్యులుగా పనిచేసిన అనుభవం ఉంది. ఈ సందర్భంగా కొల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ రైళ్లలో ప్రయాణించే వారికి మెరుగైన సేవలను అందించడానికి తనవంతు కృషి చేస్తానని, ముఖ్యంగా దివ్యాంగుల ప్రయాణీకుల కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించేలా తమ మొదటి ప్రాధాన్యత ఉంటుందని, రైల్వేశాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ చేయడంతో, నిరుద్యోగంతో బాధపడుతున్న సకలాంగులు, వికాలాంగుల కోసం ప్రత్యేక స్వయం ఉపాధి కింద స్టాల్ ఏర్పాటు కోసం పోరాటం చేస్తానని అన్నారు.

# ఖైరతాబాద్‌లో కుక్కల బెడద తీవ్రత

## పట్టించుకోని అధికారులు

ఖైరతాబాద్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: ఖైరతాబాద్ ప్రాంతంలో కుక్కల బెడద తీవ్రంగా ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు ఏ మేరకు పట్టించుకున్న పాపాన పోలేదని బస్తీల, కాలనీల వాసులు మొరపెట్టు కుంటున్నారు. అధిక శాతం బెడద అయిన ఖైరతాబాద్ ప్రాంతంలో లైబ్రరీ సమీపాన, మహంకాళి దేవాలయం రోడ్డున, మారుతి నగర్, నెహ్రు నగర్, ఓల్డ్, నూన్య, సిఐబి క్వాటర్స్, చింతల్ బస్తీ, వీర్‌నగర్, రాజ్ నగర్, మక్త, ఇందిరా నగర్, తదితర ప్రాంతాలలో కుక్కలు గుంపులుగా చేరుతున్నా యంటున్నారు స్థానికులు. వాటిని చూసి చిన్నారులేకాకుండా పెద్దలు కూడా బయటపడాల్సిన పరిస్థితి దాపురించిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య పట్ల అధికారులకు తెలియచేసినా మొక్కు బడిగా తామున్నమన్నట్లు వ్యవహరిస్తారని జనం చెబుతున్నారు. చేతిలో ఏదైన కనిపిస్తే చాలు, వెంట బడుతున్నాయని అంటుండగా మరికొందరు ద్విచక్రవాహనాలపై వెళ్లాలన్న కుక్కలు వెంబడిస్తూ భయానక వాతావరణాన్ని నెలకొల్పుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల ఒక పారిశుధ్య కార్మి కురాలు మరొకరు ఉదయాన్నే పాలప్యాకెట్ తెస్తుండగా కరచిన సందర్భాలను వారు వివరించారు. ఏదిఏమైనా కుక్కల నుంచి చిన్నారులను, పెద్దలను రక్షించాలని వారు అధికారులను కోరుతున్నారు.

# ఉద్యమకారులకు అన్యాయం జరుగుతుంది


కార్నార్ మీటింగ్‌లో మాట్లాడుతున్న ఠాకూర్ అమర్‌సింగ్

మెహిదీపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగి స్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని బిజెపి కార్వాన్ నియోజక వర్గ ఇన్‌చార్జి ఠాకూర్ అమర్‌సింగ్ అన్నారు. ప్రజా గోస - బిజెపి భరోసా పేరుతో శుక్రవారం గుడిమల్కాపూర్‌లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌కు ఠాకూర్ అమర్‌సింగ్ ముఖ్య అతిథిగా హైజరై మాట్లాడారు. రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగుతుం దన్నారు. ఎన్నో ఉద్యమాల ద్వార సాధించుకున్న తెలంగాణలో నేడు ఉద్యమకారులకు అన్యాయం జరుగుతుందన్నారు. నీళ్ళు, నిధుల, నియామకాల పేరుతో ఉద్యమించిన యువకులకు నేడు రాష్ట్రంలో ఏ ఒక్క నిరుద్యోగికి ఉద్యోగం రాలేద న్నారు. కేసీఆర్ కుటుంబంలో మాత్రం అందరికి ఉద్యోగాలొచ్చాయని ఎద్దేవ చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కోట్లాది నిధులు ఇస్తున్నా వాటి వివరాలను రాష్ట్ర ప్రజలకు తెలపడం లేదన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న అన్ని సంక్షేమ పథకాలలో కేంద్ర ప్రభుత్వం నిధులున్నాయన్నారు. బిజెపి గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు జి. సునీల్ యాదవ్ నాయకులు డిజ్వర్‌సింగ్, ఆకుల గోవర్ధన్, కరుణ కుమారి, మంజుల, ఆకాష్ సింగ్, శ్రీనివాస్, ఆనంద్, రామకృష్ణ, అర్జున్, ఆకాష్ జాదవ్, రాజు, సంతోష్, జయరాజ్, మల్లేష్ యాదవ్, యాదగిరి, శ్రీనివాస్, కృష్ణ, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో డ్రైనేజి వ్యవస్థను పూర్తిస్థాయిలో పునరుద్దరిస్తాం

### కార్పోరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్


స్థానికులతో డ్రైనేజి సమస్యతో మాట్లాడుతున్న కార్పోరేటర్

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 24, ప్రభాత వార్త : ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో డ్రైనేజి వ్యవస్థను పూర్తిస్థాయిలో పునరుద్దరించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూస్తా నని డివిజన్ కార్పోరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం డివిజన్ పరిధి లోని పిజెఆర్ నగర్‌లో మొగులమ్మ కాలనీ లో రోడ్డు, డ్రైనేజి సమస్యలు ఉన్నాయని స్థానిక ప్రజలు కార్పోరేటర్ దృష్టికి తీసుకు వచ్చారు. కార్పోరేటర్ వెంటనే స్పందించి కాలనీలో పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో పాత డ్రైనేజి వ్యవస్థ ఉందని, లైన్స్ చిన్నగా ఉండడంతో నిత్యం నిండిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాలనీలో జనాభా పెరిగి నివాసాలు ఎక్కువవడంతో ఇక్కడ పెద్ద డ్రైనేజి లైన్ నిర్మించవలసిన అవసరం ఉందన్నారు. కాలనీలో ప్రతీ వీధిలో నూతన డ్రైనేజి నిర్మాణం కొరకు కొలతలు తీసుకుని అంచనా వ్యయాన్ని వేసి ఇవ్వాలని జలమండలి అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సూచించారు. సీసీ రోడ్డుకు కూడా ఎస్టిమేషన్ వేయాలన్నారు. ఎన్‌టిఆర్ నగర్‌లో వాటర్ ట్యాంకర్ వద్ద ఒక గల్లీలో నూతనంగా నిర్మించవలసిన డ్రైనేజి, సీసీ రోడ్డుకు కూడా ఎస్టిమేషన్ వేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణాగౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు జాన్, షౌకత్‌అలీమున్నా, పోశెట్టిగౌడ్, శామ్యూల్, మహేష్, జావీద్, విజయ్, ఈశ్వరయ్య, నయిం తదితరులు పాల్గొన్నారు.

## ఆహార వ్యర్థాలు రోడ్లపై వేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

### బండ్లగూడ జాగీర్ మేయర్ మహేందర్‌గౌడ్


మిగిలిపోయిన ఆహార వ్యర్థాలు రోడ్లపై వేయవద్దని ఓ హోటల్ నిర్వాహకుడికి సూచిస్తున్న బండ్లగూడ జాగీర్ మేయర్ మహేందర్‌గౌడ్

నార్సింగి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : మిగిలిపోయిన ఆహార వ్యర్థాలను రోడ్లపై వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బండ్ల గూడ జాగీర్ కార్పోరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం శానిటేషన్ ఇంచార్జి నరేష్‌తో కలిసి కార్పో రేషన్ పరిధిలోని పలు హోటళ్లు, రెస్టా రెంట్లను మేయర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హోటళ్లలోని ఫ్రిడ్జిలు, ఆండాల ను పరిశీలించారు. మాంసాహారానికి సంబం ధించిన వ్యర్థాలను రోడ్లకు ఇరువైపులా వేయడం పూర్తిగా మానుకోవాలని, మీ వద్దకు వచ్చే చెత్త ఆటోలలోనే వేయాలని సూచించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ హోటళ్లు, ఫంక్షన్‌హాళ్లు, రెస్టారెంట్లలో క్రితం రోజు మిగిలిపోయిన ఆహార వ్యర్థాలను రోడ్లకు ఇరువైపులా వేస్తుండడం వల్లనే వీధి కుక్కలు పెరుగుతున్నాయని మాదృష్టికి వచ్చిందన్నారు. కార్పోరేషన్ శానటరీ సిబ్బంది 24.గంటలు నిఘా పెడుతారని, ఇప్పటి నుంచి చెత్తను బయట వేసినట్లు కనిపిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీధి కుక్కల దాడి వలన హైదరాబాద్‌లో మూడేళ్ల చిన్నారి దుర్మ రణం చెందాడని, మానవతా దృక్పథంతో సమాజంలోని అందరం వీధి కుక్కల సంఖ్యను తగ్గించేందుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. కార్పోరేషన్ తరపున వీధి కుక్కల సంఖ్యను తగ్గించేందుకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేస్తున్నామని తెలిపారు. ఎండాకాలం వీధి కుక్కల దాడులు పెరిగే ప్రమాదం ఉందని, తల్లిదండ్రులు సైతం తమ బిడ్డలను రోడ్లపై వదిలేయకుండా జాగ్రత్తలు పాటించాలని మేయర్ మహేందర్‌గౌడ్ సూచించారు. ఇందుకు హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకులు సైతం సమ్మతం తెలిపారు.

## విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

### ఉన్నత విద్యమండలి చైర్మన్ ప్రొ.లింబాద్రి


పట్టాలు పొందిన విద్యార్థులతో ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.లింబాద్రి

తార్నాక, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకో వాలని రాష్ట్ర ఉన్నత విద్యమండలి చైర్మన్ ప్రొ. ఆర్. లింబాద్రి పేర్కొన్నారు. సెయింట్ జాన్స్ పీజీ కళాశాల ఆధ్వర్యం లో ఘనంగా స్నాతకోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర ఉన్నత విధ్యామండలి చైర్మన్ ప్రొ. లింబాద్రి పట్టభద్రులకు ధృవపత్రాలను అందజేసి మాట్లాడుతూ విద్యార్థులు తమ జ్ఞాన సంపదను ఇతరులకు అందిస్తూ సమాజానికి, తల్లితండ్రులకు తోడ్పడాలని సూచించారు. కలలను సాకారం చేసేవిదంగా ప్రవర్తిస్తూ ఉత్తమ పౌరులుగా దేశప్రగతికి పాటుపడాలని పేర్కొన్నారు. బిషప్ రైట్ రెవ.డా. జాన్ గొల్లపల్లి కౌంటు చైర్మన్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో డెలప్మెంట్ ఫెసిలిటేటర్ నీలియ్య జ్యోతి, కౌంట్ చైర్మన్ బిషప్ జాన్, ఫైనాన్స్ మేనేజర్ ఐరీన్ మ్యాడిసన్, కాలేజ్ కార్యదర్శి రెవ.డెక్స్టర్ తిమోతి, ఫైనాన్స్ మేనేజర్ డీన డెక్స్టతిమోతి జాన్ గొల్లపల్లి, కళాశాల ప్రిన్సిపల్ బి. వేణుకుమార్, కళాశాల వైస్ చైర్ పర్సన్ రెవ.డా. తిబాజాన్, మేనేజర్ దీనడెక్స్టతో పాటు సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన వివిద సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి.

## ప్రపంచంలోనే అతిపెద్ద బీమా పథకం 'ఆయుష్మాన్‌భారత్'

చిక్కడపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: ప్రపంచంలోనే అతిపెద్దబీమాపథకం ఆరోగ్య సంజీవని 'ఆయుష్మాన్‌భారత్' అని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్ అన్నారు. గాంధీనగర్ డివిజన్‌లోని జవహర్‌నగర్ టిఆర్టీ గ్రౌండ్ బస్తీ దవాఖాన వద్ద గురువారం అయుష్మాన్‌భారత్ ఆరోగ్యబీమా హెల్త్‌కార్డుల నమోదు, లబ్దిదారులకు హెల్త్‌కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర బిజెపి నేత ఎ.వినయ్‌కుమార్, డివిజన్ బిజెపి అధ్యక్షుడు రత్నాసాయిచంద్, దామోదర్, శివకృష్ణ, ప్రవీణ్, బస్తీ ప్రజలు పాల్గొన్నారు. కార్పొరేటర్ పావనీ వినయ్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ జాతీయ ఆరోగ్య సంరక్షణ పథకంలో భాగంగా ఈ పథకం ప్రవేశపెట్టడం జరిగిందని, పేదలకు ఆరోగ్యపరంగా ఎంతో మేలు చేసే విధంగా ఈ పథకం తీర్చిదిద్దడం జరిగిందని అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన నిరుపేదవర్గాలకు నాణ్యమైన వైద్యసేవలు అందించే లక్ష్యంతో కేంద్రం ఈ పథకం ప్రవేశపెట్టడం జరిగిందని, ప్రతి సంవత్సరం ఒక్కో కుటుంబానికి రూ.5లక్షల ఆర్థిక సాయం అందిస్తోందని, లబ్దిదారుడు దేశంలో ఎక్కడైనా ప్రభుత్వం లేదా ప్రైవేట్, ఎంపానల్ ఆసుపత్రిలో చికిత్స సేవలు పొందేందుకు ఉపయోగించే ఇ-కార్డును ఉచితంగా పొందుతారని, భవన నిర్మాణ కూలీలు, పెయింటర్లు, సెక్యూరిటీ గార్డులు, వాహనాలు నడిపే డ్రైవర్లు, రిక్షాతొక్కేవారు, డెలివరీ బాయ్స్, వెయిటర్లు ఈ పథకం నుంచి లబ్దిపొందవచ్చన్నారు.

# అమ్మలాంటి మాతృభాషను మరువరాదు: హోంమంత్రి మహమూద్‌ఆలీ


ప్రముఖులకు అవార్డులు ప్రదానం చేస్తున్న రాష్ట్ర మంత్రి మహమూద్‌ఆలీ

సైఫాబాద్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: కమ్మనైన అమ్మలాంటి మాతృభాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందని రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్‌ఆలీ సూచించారు. ఇతర భాషలు ఆనేకం ఉన్నప్పటికి మాతృభాషను ఎవరూ నిర్లక్ష్యం చేయరాదని చేస్తే కన్నతల్లిని దూరం చేసుకున్నట్లేనని చెప్పారు. తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలుగు పాట తీయదనం పేరిట 'సినీ స్వర, నాట్య విన్యాసాలు' కార్యక్రమం సిల్ వెల్ కార్పోరేషన్, శృతిలయ ఆర్ట్స్ అకా డమీ, ఆర్ఆర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిధిగా పాల్గొన్న మంత్రి మహమూద్‌ఆలీ మాట్లాడుతూ శృతిలయ ఆర్ట్స్ అకాడమీ వినూత్నమైన కార్యక్ర మాలు నిర్వహిస్తూ గాయకులను ప్రోత్సహించడం అభినందనీ యమన్నారు. తెలుగు భాషాదినోత్సవం సందర్భంగా పలువురికి ఆయన పురస్కారాలు అందజేశారు. ఈ సభకు దైవజ్ఞశర్మ అధ్యక్షత వహించగా పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా, తిరుమల బ్యాంక్ చైర్మన్ చంద్రశేఖర్, శృతిలయ ఆర్ట్స్ అకాడమీ చైర్మన్ భీమ్‌రెడ్డి, సంస్థ అధ్యక్షురాలు అమని తదితరులు పాల్గొని ప్రసంగించారు. అనంతరం వివిధ రంగాలలో విశిష్టమైన సేవలు అందించిన పలువురు ప్రముఖులకు ముఖ్యఅతిధి 'సేవా రత్న' అవార్డులను ప్రదానం చేసశారు. అంతకుముందు అమని నిర్వహణలో గాయని గాయకులు సుభాష్ రాజన్, స్వర కళ్యాణి, జోత్స్న, మంజుల సీతా అలపించిన సినీ గీతాలు ప్రేక్షకులను అలరించాయి. ఈ పాటల ను పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు, కళా తపస్వి కె.విశ్వనాధ్, ప్రముఖ నేపధ్య గాయని వాణి జయరామ్‌కు నిర్వాహకులు అంకితం చేశారు.

## ఎమ్మెల్యే సాయన్న అంత్యక్రియలు అధికారికంగా నిర్వహించకపోవడాన్ని నిరసిస్తూ ధర్నా


ధర్నాలో దళిత సంఘాలు

అల్వాల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: కంటోన్మెంట్ ఎమ్మెల్యే స్వర్గీయ సాయన్న అంత్యక్రియలు అధికార లాంఛనాలుతో నిర్వహించక పోవడాన్ని నిరసిస్తూ అఖిల పక్షాలకు చెందిన నేతలు ధర్నాకు దిగారు. అల్వాల్ జెఎసి ప్రాంగణంలో జరిగిన ధర్నాలో దళిత ఎమ్మెల్యే పట్ల ప్రభుత్వం వ్యవహరించిన తీరు బాధాకరమని తెలిపారు. రాష్ట్రంలో నిమ్న వర్గాలు పట్ల కెసిఆర్ అనుసరిస్తున్న వైఖరికి నిదర్శనమని వివరిం చారు. ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా పేద వర్గాలకు చిరస్మరణీయమైన సేవలు అందించారని కొనియాడారు. కంటోన్మెంట్ ప్రాంతంలో సాయన్న స్మారక చిహ్నాన్ని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. సాయన్న చిత్రపటానికి అఖిల పక్ష నేతలు పూలమాలలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ గడ్డం శ్రీనివాస్ ఆస శ్రీరాములు రమేష్ అశోక్ అఖిల పక్ష నేతలు సురేందర్ రెడ్డి దయాకర్ దండుగుల వెంకటేష్ భాస్కర్ జాజుల బచ్చలకూర స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పాతబస్తీలో 25న హరేక్రిష్ణ నామ్ సంకీర్తన ఊరేగింపు


కార్యక్రమంలో పాల్గొన్న కమిటి ప్రతి నిధులు

చార్మినార్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : హైదరాబాద్ హరేక్రిష్ణ నామ్ సంకీర్తన కమిటి ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీన పాతనగరంలో హరేక్రిష్ణ నామ్ సంకీర్తన్ ఊరేగింపును నిర్వహించనున్నామని కమిటి ప్రతినిధులు దీపాంకర్ పాల్ తెలిపారు. కుడా స్టేడియంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాతబస్తీ కుడా స్టేడియం నుంచి ఆదివారం ఉదయం 9 గంటలకు ఊరేగింపు ప్రారంభమై పలు ప్రాంతాలు మీదుగా కొనసాగిన అనంతరం తిరిగి కుడా స్టేడియంకు చేరుకుం టుందని ఆయన తెలియజేశారు. కుడా స్టేడియంలో రెండు రోజులు పాటు పలు కార్యక్రమాలు జరుగుతా యని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కమిటి ప్రతినిధులు పాల్గొన్నారు.

## నూర్‌ఖాన్‌బజార్‌లో రక్తదాన శిబిరం


మొదటి కౌన్సిల్ జనరల్ ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ హైదరాబాద్ దావూద్ అక్బారి రక్త దానం చేస్తున్న దృశ్యం

చార్మినార్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : హజ్రత్ ఇమామ్ హుస్సేన్ జయంతి సందర్భంగా శుక్రవారం పాతబస్తీ నూర్‌ఖాన్ బజార్‌లో గెట్‌వెల్ చారిటబుల్ క్లినిక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న మొదటి కౌన్సిల్ జనరల్ ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ (హైదరాబాద్) దావూద్ అక్బారి రక్త దానం చేశారు. ఓవైసీ ఆసుపత్రి సహకారంతో నిర్వహిం చిన రక్తదానం శిబిరంలో సీనియర్ బిజెపి నాయకులు మీర్‌ఫిరాసత్ అలీబాక్రీ, గెట్‌వెల్ చారిటబుల్ క్లినిక్ అధ్యక్షులు సయ్యద్ అలీ హుస్సేన్ జైది పాల్గొన్నారు.

## యజ్ఞజియాఆహుతి, నిత్యహరినామ సంకీర్తన


ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

జీడిమెట్ల, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలోని ఫాక్స్‌సాగర్ వద్ద ఒడిషా జగన్నాథ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ' యజుజియాఆహుతి, నిత్యహరినామ సంకీర్తన ' కార్యక్రమానికి శాసనమండలి విప్, మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా జగన్నాథస్వామి ఆలయంలో ఆయన ప్రత్యేకపూ జలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభు త్వం అన్ని రాష్ట్రాల ప్రజలను ఆదుకుంటున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణలో స్థిరపడిన ఒడిషా వాసులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించే బాధ్యత తనదన్నారు. ఎటువంటి సమస్యలు ఎదుర్కొంటున్న తన దృష్టికి తీసుకు వస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలతసురేష్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి శివాజీ, పద్మావతి, లక్ష్మీ, శేషు, శేఖర్, ఇస్మాయిల్, పద్మజరెడ్డి, జగన్నాథస్వామి దేవాలయం అసోసియేషన్ సభ్యులు అశ్వినికుమార్సాహు, బాబేద్‌దాసు, బిస్వాల్, హేమంత్‌సాహూ, ఒడిషావాసులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ఐఎన్టియుసి కార్యదర్శిగా వి.భాస్కర్‌రెడ్డి

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : ఆల్ ఇండియా ఐఎన్‌టి యుసి సెక్రటరీగా పాల్గొని కాలనీకి చెందిన వి.భాస్కర్‌రెడ్డి నియమితుల య్యారు. శుక్రవారం జరిగిన ఆల్ ఇండియా ఐఎన్‌టియుసి జాతీయ కార్యవర్గ సమావేశంలో ఐఎన్‌టియుసి అధ్యక్షులు సంజీవరెడ్డి చేతుల మీదుగా భాస్కర్‌రెడ్డి నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పదవిని కట్టబెట్టినందుకు సంజీవరెడ్డికి కృతజ ్ఞతలు తెలిపారు. ఐఎన్‌టియుసి యూనియన్ కార్మికుల హక్కుల సాధనకోసం, పారిశ్రామిక సంస్థల యాజమాన్యాలతో ఎప్పటికప్పుడు చర్చిస్తూ సంస్థలు లాభాల బాటలో నడిపేలా అదేవిధంగా కార్మికులకు చట్టబద్ధంగా దక్కాల్సిన హక్కులను సైతం అంతేవిధంగా కార్మికులకు అండగా నిరంతరం ఉంటూ తనపాత్రను సమర్ధవంతంగా పోషిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి నాయకులు నాగన్న గౌడ్, నరసింహారెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం


సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : కూకట్‌పల్లిలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో 1986-87 సంవత్సరంలో చదివి న పూర్వ విద్యార్థులు కూకట్‌పల్లిలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానిన శుక్రవారం నిర్వహించారు. అందరు స్నేహితుల పూర్వ విద్యార్థి దశమంత రావు నివాసంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా గత 26సంవత్సరాల క్రితం కూకట్‌పల్లిలో కలిసి చదివిన పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాత స్నేహితులు సిహెచ్ శ్రీపతిరావు, మాధవరం దేశమంతరావు, జి.వాసుదేవరావు, చారి, మోహనాచారి, ఆనందు, ఏ.శ్రీనివాసరావు, మోహనచారి, యాదగిరి, బాలయ్య, నాగేష్, సిహెచ్ వెంకట్రావు, సుభాష్‌గౌడ్, రామచందర్, జ్ఞానేశ్వర్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు విద్యతో పాటు అన్నిరంగాల్లో రాణించాలి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: పిల్లలు విద్యతో పాటు అన్నిరంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం సిఎం కెసిఆర్ నాయకత్వంలో విద్యాభి వృద్ధికి సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు పిల్లలు విద్యవైపు దృష్టిని కేంద్రీకరించే కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అన్నారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగిన రెడ్‌కాన్వెంట్ హైస్కూల్ వార్షికోత్సవ సభకు ఎమ్మెల్యే ముఠాగోపాల్ ముఖ్యఅతిథిగా హా జరైన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ కమటం రఘు, ప్రిన్సిపల్ సౌజన్య, అరుణ, కవిత, కృష్ణదత్త, నళిని, హైమావతి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు. చదువుకుంటేనే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని, భవిషత్తు కూడా బంగారమయం అవుతుందని అన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్య సాధనలో ముందుకు రావాలన్నారు. విద్యార్థులు తమ ప్రతిభాపాటవాలను, విభిన్నకళలను నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో ఆయా సన్నివేశాలలో ప్రదర్శించారు.

# వారసత్వ మెట్లబావిని పునరుద్ధరించిన దక్షిణ మధ్య రైల్వే


జెడ్ఆర్‌టిఐలో పునరుద్దరించిన వారసత్వ మెట్లబావి

తార్నాక, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: సికింద్రాబాద్ మౌలాలీలోని జోనల్ రైల్వే ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్(జెడ్ఆర్‌టిఐ)లో ఉన్న పురాతన వారసత్వ మెట్లబావిని దక్షిణ మధ్యరైల్వే పునరుద్దరించింది. సుమారు 200 ఏళ్ల నాటి వారసత్వ బావి ప్రతి రోజు సుమారు లక్ష లీటర్ల నీటిని అందిస్తుంది. నిజాం కాలంనాటి ఈ బావికి చారిత్రక ప్రాధాన్యత ఉంది. సర్ మీర్ తారాబ్ అలీ ఖాన్, సాలార్ జంగ్...1 (1829...1883) నాటి ప్రధాన మంత్రి అప్పట్లో మామిడి తోటలకు కావల్సిన నీటి కోసం ఈ బావిని తవ్వించారు. బావిలో గోడకు సమాంతరంగా 10 గదులను నిజాంలు నిర్మించారు. స్వాతంత్ర్యానంతరం 1966లో దక్షిణ మధ్య రైల్వే ఏర్పాటు కావడంతో ఈ బావిని వారసత్వంగా పొందింది. దశాబ్దాలుగా జోనల్ రైల్వే శిక్షణా సంస్థ నీటి అసరాలను ఈ బావి తీరుస్తోంది. రూ.6లక్షల వ్యయంతో ఈ మెట్ల బావిని అభివృద్ధి చేశారు. సుమారు 50 అడుగుల లోతు ఉన్న ఈ హెరిటేజ్ బావి నిత్యం జెడ్ఆర్‌టిఐ సెంటర్(ఎస్‌టిసి)టెరిటోరియల్ క్యాంపుతధితర ఆఫీసులకు నీటి అవసరాలను ఈ బావి తీర్చుతుంది. బావిని నైలాన్ మెష్‌తో కప్పి ఉంచారు. బావిలో ఆకులు, చెత్తా చెదా రం పడకుండా నీటిని శుభ్రంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఈ బావిని పునరుద్దరణ కోసం హైదరాబాద్ డివిజన్, జెడ్ఆర్‌టిఐ చేపట్టిన చొరవను దక్షిణమ మధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ అభినందించారు. పర్యావరణ పరిరక్షణకోసం రైల్వే కృషి చేస్తుందని జీఎం పేర్కొన్నారు.

## మణికొండలో మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నాము : రామకృష్ణారెడ్డి


మణికొండలోని 19.వ,వార్డులో జరుగుతున్న వాటర్ పైప్‌లైన్ పనులు పరిశీలిస్తున్న ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి

నార్సింగి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : మణికొండ మున్సిపాలిటీలో మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి పేర్కొ న్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 19.వ,వార్డులో జరుగుతున్న మంచినీటి పైప్‌లైన్ పనులను ఆయ న పరిశీలించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లా డుతూ సీఏం కేసీఆర్ మిషన్ భగీరథ పతకం కింద ఇంటింటికి నల్లా కనెక్షన్‌ను ఇవ్వడం వల్ల రాష్ట్రంలో 99.శాతం వరకు మంచినీటి సమస్య పరిష్కారమయ్యిం దన్నారు. కొత్తగా ఏర్పడుతున్న కాలనీలలో కూడా వేగంగా పైప్‌లైన్‌లు వేసి నీటి సరఫరా జరిగేలా చూస్తున్నామన్నారు. గతంలో జనవరి నెలలోనే భూగర్భ జలాలు అడుగంటి పోయేవని, నీటి కోసం ట్యాంకర్ల వద్ద ప్రజలు సిగపట్లు పట్టేవారని తెలిపారు. గత రెండు,మూడేళ్ల నుంచి మణికొండ మున్సిపాలిటీలో మంచినీటి సమస్య లేకుండా చేశామని, కొత్తగా నిర్మిస్తున్న ఇళ్లకు కూడా వేగంగా నీటి సరఫరా చేసేందుకు జల మండలి అధికారులతో కలిసి కసరత్తు చేస్తున్నామని రామకృష్ణారెడ్డి వివరించారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి

### బిజెపి జాతీయ కార్యదర్శి అరవింద్ మినాన్


కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు

చాంద్రాయణగుట్ట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకు రావాలని బిజెపి జాతీయ కార్యదర్శి అరవింద్ మినా న్ పిలుపునిచ్చారు. గురువారం రాత్రి శక్తి కేంద్రం ఇంచార్జి జమాల్‌పూర్ అశోక్ ఆధ్వర్యంలో ఛత్రినాక చౌరస్తాలో జరిగిన ప్రజా గోస బిజెపి భరోసా కార్నర్ మీటింగ్‌కు ఆయనతో పాటు గౌలిపురా డివిజన్ కార్పొరేటర్ ఆలె భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించారని విమర్శించారు. పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు, కొత్త రేషన్ కార్డులు ఇవ్వడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభు త్వంతోనే రాష్ట్రం, దేశాభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. రాబోయే ఎన్నిక ల్లో బూత్ స్థాయి నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేస్తేనే రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని ప్రతిఒక్కరు పార్టీ గెలుపుకోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రూప్ రాజ్, శివచంద్రగిరి, జమాల్పూర్ చంద్రశేఖర్, ధీరజ్‌లాల్, రఘుకాంత్, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ ఎన్‌సిసి మీడియా కమిటీ చైర్మన్‌గా కె సత్యనారాయణ

హైదరాబాద్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: ఫిలింనగర్ కల్చ రల్ సెంటర్(ఎఫ్ఎన్‌సిసి) మీడియా కమిటీ చైర్మన్‌గా కె.సత్యనారాయణ నియమితులయ్యారు. ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడుగా ఉన్న సత్యనారాయణ ఫిలింగనగర్ క్లబ్ మీడియా, వెబ్‌సైట్, న్యూస్ లెటర్, సబ్ కమిటీకి చైర్మన్‌గా వ్యవహరిస్తారు. ఎఫ్ఎన్‌సిసి అధ్యక్ష, కార్యదర్శులు ఘట్టమనేని శేషగిరిరావు, ముళ్ళపూడి మోహన్‌లు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఈశ్వరీబాయి సేవలు మరువలేనివి

### డాక్టర్ రాంచంద్రారెడ్డి

కంటోన్మెంట్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: బడుగు బలహీనవర్గాలు, దళితులు, మహిళల సంక్షేమం కోసం ఈశ్వరీబాయి చేసిన సేవలు మరువలేనివని, ఆమె సేవలను గుర్తించి ముఖ్య మంత్రి కేసిఆర్ ఆమె వర్ధంతి,జయంతి వేడుకలను ప్రభుత్వ పరంగా నిర్వహించడం అభినందనీ యమని ఈశ్వరీబాయి మెమోరియల్ ట్రస్ట్, నరి ్సంగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ డి.రాంచంద్రారెడ్డి తెలిపారు. ఈశ్వరీబాయి 32వ వర్ధంతిని పురస్కరించుకొని మారేడ్‌పల్లి సెయింట్‌జాన్స్ చౌరస్తాలోని ఈశ్వరీబాయి కాంస్య విగ్రహా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు కోసం మహిళల హక్కుల సాధన కోసం ఎంతో కృషి చేశారన్నారు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకురాలుగా ఎల్లారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యేగా విధులు నిర్వహించి సమాజా వృద్ధి కోసం ఆమె ఎంతో కృషి చేశారన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అసెంబ్లీలో గలమెత్తిన ఏకైక ఎమ్మెల్యే ఈశ్వరీబాయి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గీతా నర్సింగ్ హోం అడ్మినిస్ట్రేటర్ మేఘనా రెడ్డి, దళిత సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.


ఈస్ట్ మారేడుపల్లిలో ఈశ్వరీబాయి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఆర్‌పిఐ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్‌బాబు, డా.రామచంద్రారెడ్డి

## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్సీకి వినతి



ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజుతో హైరైజ్ కాలనీవాసులు

దుండిగల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: దుండిగల్ మున్సిపాలిటీ పరిధి మల్లంపేటలోని హైరైజ్ కాలనీవాసులు శుక్రవారం శాసనమండలి విప్, మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా కాలనీవాసులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన వివరించారు. స్పందించిన ఎమ్మెల్సీ మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరితంగా పరిష్కరిస్తానని హామినిచ్చారు. కార్యక్రమంలో నాయకులు హన్మంతరావు, పద్మారావు, బాబు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్‌లో ఎమ్మెల్యే సాయన్న సేవలు మరువలేనివి : ఇటుక శ్రీకిషన్



ఎమ్మెల్యే సాయన్నకు నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలు ఇటుక శ్రీ కిషన్ మాదిగ తదితరులు

అడ్డగుట్ట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: కంటోన్మెంట్‌లో ప్రజలకు ఎమ్మెల్యే సాయన్న చేసిన సేవలు మరువలేనివని, ఆయన ఆశయాల ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ కంటోన్మెంట్ ఇన్‌ఛార్జి ఇటుక శ్రీ కిషన్ మాదిగ తెలిపారు. శుక్రవారం కార్ఖానలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సాయన్న కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అజిత్ కళ్యాణ్, మంద మధుకర్ మాదిగ, కంపల్లి శ్రీకాంత్, ఎం.ఇమ్రాన్‌ఖాన్ పాల్గొన్నారు.

## రైల్వేను ప్రైవేట్ పరం చేస్తే సహించేది లేదు : సిఐటియు



రైల్వే ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా సికింద్రాబాద్ స్టేషన్ వద్ద ధర్నా చేస్తున్న సిఐటియు నేతలు

అడ్డగుట్ట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: బిజెపి ప్రభుత్వం భారత రైల్వేను ప్రైవేటీ కరణ చేసేందుకు కుట్రపన్నుతుందని సిఐటియు అధ్యక్షులు కుమార స్వామి, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఎం.వెంకటేశ్‌లు తెలిపారు. ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా సిఐటియు ఆధ్వర్యంలో సికింద్రాబాద్ రైల్ నిలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వే కాంట్రాక్ట్ కార్మికులకు కనీసం రూ.18వేలు వేతన సవరణ చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టప్రకారం నియమ నిబంధనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం.అజయ్ బాబు, మహేశ్, రైల్వే కాంట్రాక్ట్ యూనియన్ నాయకులు సంతులు గౌడ్, ఈదమ్మ, కవిత,మహేశ్,

## అద్భుతంగా సాగిన కూచిపూడి నృత్య ప్రదర్శన



నృత్యప్రదర్శన నిర్వహించిన వారిని సత్కరించిన దృశ్యం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: శృంగేరి శంకర మఠం, ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ అధినేత్రి పాలపర్తి సంధ్యారాణి సంయుక్త ఆధ్వర్యంలో వశిష్టా నృత్య కళాభారతి అకాడమి చిన్నారులు నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. శుక్రవారం రాత్రి నల్లకుంట శంకరమఠ్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ ఎంఎస్.గౌడ్-విజయలక్ష్మి దంపతులు హాజరై అద్భుతంగా నృత్య ప్రదర్శన నిర్వహించిన చిన్నారులను సత్కరించి అభినందించారు. చిన్నారులకు మన సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేయడం ఎంతో సముచితంగా ఉందన్నారు. నాట్యగురువు దశరథ్ ఆధ్వర్యంలో వినాయక కౌత్వం, జనుతు శబ్దం, రాజశ్రీ శబ్దం, బ్రహ్మాంజలి తదితర అంశాలపై చిన్నారులు అద్భుంగా నర్తించారు. ఇందులో గీతిక, శుకరి, శాన్వీ అద్భుతంగా నృత్య ప్రదర్శన నిర్వహించారు. ప్రముఖ సంఘసేవకురాలు డాక్టర్ లక్కరాజు నిర్మల చిన్నారులకు ప్రశంసాపత్రాలను అందించగా కార్యక్రమంలో ప్రముఖ కవి రఘుశ్రీ, మోహనకృష్ణ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి

బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాధవి

మేడ్చల్, ఫిబ్రవరి 24. ప్రభాతవార్త : కల్లబొల్లి మాటలు చెప్పి కాలం వెళ్లదీస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించి ఇంటికి పంపించే రోజులు దగ్గరపడ్డాయని బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాధవి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటి పరిధిలోని కండ్లకోయలో ప్రజాగోస బిజెపి బరోసా కార్యక్రమ కార్నర్ మీటింగ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికొదిలేసి, అభివృద్ధిని మరిచిపోయిందని ఆరోపించారు. రైతు రుణమాఫీ చేయకుండా, ఉచిత ఎరువులు అందించకుండా రైతన్నను నట్టేట ముంచిందని, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవని, డ్వాక్రా గ్రూపు మహిళలకు పావల వడ్డీ ఇవ్వడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో అమలు చేయడం లేదని అన్నారు.

## 'ఎంబిసి-బంధు' పథకాన్ని వర్తింపజేయాలి

ఎంబిసి సంచార జాతుల సంఘం అధ్యక్షుడు నిమ్మల వీరన్న డిమాండ్

సైఫాబాద్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: అన్ని రంగాలలో వెనుకబడి దుర్భర దారిద్ర్య జీవితాన్ని గడుపుతూ ఊరు రా తిరుగుతున్న సంచార జాతుల సమగ్రాభివృద్ధి కోసం సిఎం కెసిఆర్ తక్షణమే తగు చర్యలు తీసుకుని అదుకోవాలని ఎంబిసి సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నిమ్మల వీరన్న విజ్ఞప్తి చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచిన వీరి బ్రతుకుల్లో ఏలాంటి మార్పు రాలేదని, విద్యా, ఉద్యోగ, ఆర్థిక, సాంఘిక, రాజకీయ రంగాలలో ఎంతో వెనుకబడి అఖరికి వ్యవసాయం చేసుకోలేని దుస్థితి ఉండి డబ్బులు లేక, తినడానికి తిండి లేక సంచార జీవనం గడుపుతున్న ఈ జాతికి తక్షణమే న్యాయం చేయాలని, లేని పక్షంలో తమకు ఆత్మహత్యలే శరణ్యమన్నారు. దళిత బంధు పథకం వలే ఎంబిసిలోని 36 సంచార జాతులకు 'ఎంబిసి-బంధు' పథకం వర్తింపజేసి పది లక్షల రూపాయలు కేటాయించాలని కోరారు. ఈ పథకం వర్తింప జేస్తే సంచార జాతులు వ్యవసాయం, వ్యాపారలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తారని, మెల్లమెల్లగా అభివృద్ధి చెందుతారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇంకా తమను అదుకోకుండా ఇంకా సంచార జాతులుగా చూడటం సిగ్గు చేటని ఆయన నిశితంగా విమర్శించారు. బిసి ఎ జాబితాలో ఉన్న 7 శాతం రిజర్వేషన్‌లలో ఒక్క శాతం కూడా సంచార జాతులకు దక్కడం లేదని, ఇందులో తమకు 4 శాతం రిజర్వేషన్‌లు కల్పి ంచాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థలలో సంచార జాతులు పోటీ చేయడానికి వీలుగా 4 శాతం రిజర్వేషన్‌లు తప్పక అమలు చేయాలని, ఇందుకోసం యుద్ధప్రాతిపదికన ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని, ఎంబిసి కార్పొరేషన్ ద్వారా మూడు ఎకరాల వ్యవసాయ భూమిని ప్రభుత్వం కొనుగోలు చేసి ఎంబిసిలకు పంపిణి చేయాలని నిమ్మల వీరన్న కోరారు.

## వివిఎన్ఆర్‌విజెఐఇటిలో హల్ట్‌ప్రైజ్ పోటీలు



పోటీలలో పాల్గొన్న విద్యార్థులు

నిజాంపేట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని విఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో హల్ట్‌ప్రైజ్ చాలేంజ్ పోటీలను శుక్రవారం ప్రారంభమైయ్యాయి, రక్షణీయరీతిలో ఫ్యాషన్ రూపకల్పన ఇతివృత్తింగా నిర్వహించిన ఈ పోటీలలో 120 మంది విద్యార్థులు 38జట్లుగా రాగా 15జట్లు తమ సృజనాత్మకమైన ఆలోచనలు నివేదించారు. తుది రౌండ్‌లో గెలుపొందిన మూడు జట్లను ముంబైలో జరిగే మధ్య,దక్షిణాసియా ప్రాంతీయ స్థాయి పోటీలకు పంపనున్నారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ డా.సిడి.నాయుడు మాట్లాడుతూ సమాజహితాన్ని, పర్యావరణహితాన్ని దృష్టిలో పెట్టుకొని పరిష్కారాలు రూపొందించడమే నిజమైన సృజన అన్నారు. ఇటువంటి సామాజికస్పృహ ఉన్న కార్యక్రమాలను విద్యార్థులు రూపొందించడం సంతోషకరమన్నారు. ఈపోటీలలో పాల్గన్న వారేవరేనా తమ ఆలోచనని అంకురసంస్థగా తీర్చిదిద్దాలనుకుంటే తమ ఇంక్యూబేటర్ విజెహబ్ ద్వారా తగు సహకారాన్ని అందిస్తామని కళాశాల సంచాలకులు డా.బి.చెన్నకేశవరావు తెలిపారు. పోటీలకు నాణ్యానిర్ణేతలుగా సామాజిక కార్యకర్త, డిజైనర్ నిహారికారెడ్డి, హాట్‌నాట్ అంకుర సంస్థ వ్యవస్థాపకులు, ఫ్రెడెరిక్ దేవరంపాటి, క్లైమేట్ రియాల్టి ప్రాజెక్ట్‌కు చెందిన అంతరాచౌదరి, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్నోవేషన్ కౌన్సిల్ కన్వీనర్ డా.కిరణ్‌చక్రవర్తుల వ్యవహరించారు. కార్యక్రమంలో డా.పి.వెంకటేశ్వర్లు, చేకూరి శ్రీసుమంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బివిఆర్‌ఐటిలో ఘనంగా మేధాన్వేష్-2023



సమావేశంలో మాట్లాడుతున్న అతిథులు

నిజాంపేట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బివిఆర్‌ఐటి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో 9వ జాతీయస్థాయి విద్యార్థుల సాంకేతిక ఉత్సవం మేధాన్వేష్-2023 ఘనంగా ప్రారంభమైంది. ఈకార్యక్రమానికి డైరెక్టర్ ఆఫ్ ఇంజినీరింగ్ శ్రీసృజనశ్రీవాత్సవ, ఐఐఐటి హైదరాబాద్ ఆచార్యులు డా.నిమ్మిరంగస్వామిలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో నేడు అనేక రంగాలలో మహిళలు ప్రాతినిధ్యం వహిస్తున్న అంశాలను వివరించారు. ఈ అవకాశాన్ని తమ సాంకేతిక నేపుణ్యాలను పెంచుకోవడానికి వినియోగించుకోవాలని విద్యార్థినిలకు సూచించారు. అదే విధంగా తమ ప్రతిభను వెలికిచాటేందుకు మేధాన్వేష్ గొప్ప వేదికగా అభివర్ణించారు. ప్రిన్సిపాల్ డా.కెవిఎన్.సునీత మాట్లాడుతూ తమ కళాశాలలో ప్రతి సంవత్సరం ఇటువంటి కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని, జయపజయాలను పట్టించుకోకుండా విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొనాలన్నారు. రెండు రోజుల పాటు జరిగే కార్యక్రమంలో విభిన్న సాంకేతిక పోటీల గురించి మేధాన్వేష్ కన్వీనర్ డా.అన్వర్‌బాషాపఠాన్ వివరించారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్లు, కాలనీలు, బస్తీలలో చెత్తాచెదారం ఉండకుండా చూడండి

సిబ్బందిని ఆదేశించిన డిఎంసి తిప్పర్తి యాదయ్య



ప్రసంగిస్తున్న హెచ్ఎంసి సర్కిల్-15 డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య

చిక్కడపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: రోడ్లు, కాలనీలు, బస్తీలలో చెత్తాచెదారం పేరుకపోకుండా పరిశుభ్రతపై తగిన విధంగా చర్యలు తీసుకోవాలని సానిటేషన్ సిబ్బందిని జిహెచ్ఎంసి సర్కిల్-15 డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య ఆదేశించారు. ఎప్పటికప్పుడు ఈ విషయంలో సమీక్ష నిర్వహించి అప్రమత్తం చేయడానికి తగిన విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. శుక్రవారం జవహర్‌నగర్ కమ్యునిటీ హాల్‌లో సానిటరీ జవాన్లు, ఎస్ఎఫ్ఏలతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తిప్పర్తి యాదయ్య మాట్లాడుతూ ఎప్పటికప్పుడు చెత్తను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉండడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా ట్రేడ్ లైసెన్సులకు సంబంధించి రెన్యువల్స్ చేయాలని, బకాయిల వసూలుకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో సహాయ వైద్యఆరోగ్యశాఖాధికారి మైత్రేయి తదితరులు పాల్గొన్నారు.

## యాడారంలో బిజెపి కార్నర్ మీటింగ్

శామీర్‌పేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : యాడారం గ్రామంలో బిజెపి కార్నర్ మీటింగ్ జరిగింది. శామీర్‌పేట మండలంలోని యాడారం గ్రామంలో ప్రజాగోస, బిజెపి భరోసా కార్యక్రమాన్ని బిజెపి నాయకులు నిర్వహించారు. యాడారం గ్రామంలో 96,97బూత్‌ల బిజెపి నాయకులు, కార్యకర్తలతో మీటింగ్ నిర్వహించటం జరిగింది. దీనిలో బిజెపి సీనియర్ నాయకులు కొంపల్లి రాజిరెడ్డి, శంకర్‌నాయక్, జనార్దన్‌రెడ్డి, శామీర్‌పేట మండల బిజెపి ప్రదఆన కార్యదర్శి కీసరి నర్సింగ్‌రావు, శక్తికేంద్రాల ఇన్‌చార్జిలు తులసి కృష్ణ, ఆనం బాబు, బూత్‌ల అధ్యక్షులు పాల్గొనటం జరిగింది. దీనిలో రాష్ట్ర బిజెపి అధిష్టానం సూచనల మేరకు గ్రామాల్లో ప్రజాగోస, బిజెపి భరోసా కార్యక్రమాలను చేపడుతున్నామని పార్టీ నాయకులు పేర్కొన్నారు.

## దళితబంధు పేరుతో బిఆర్ఎస్ కార్యకర్తల్లో గొప్పవారే స్థిరపడ్డారు

గాంధీనగర్ కార్పొరేటర్ పావనీ వినయ్‌కుమార్



ప్రసంగిస్తున్న గాంధీనగర్ కార్పొరేటర్ పావనీ వినయ్‌కుమార్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: దళితబంధు పేరిట బిఆర్ఎస్ కార్యకర్తల్లో గొప్పవారు స్థిరపడ్డవారికే రూ.10లక్షలు ఇస్తున్నారు తప్ప నిజమైన దళితులకు అందడంలేదని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అరుంధతినగర్ బస్తీ వాసులకు హుస్సేన్ సాగర్ నాలావెంట రిటైనింగ్ వాల్ నిర్మింపచేశామని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం అరుంధతినగర్‌లో 'ప్రజాగోస-బిజెపి భరోసా' పేరుతో బిజెపి కార్నర్ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన పావనీ వినయ్‌కుమార్ మాట్లాడుతఊూ బస్తీలో నాలా నిర్మాణంలో ఇళ్ళుకోల్పోయిన వారికి నష్టపరిహారం ఇవ్వడంతో, డుబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించేందుకు శాయాశక్తులా కృషి చేస్తున్నట్లు వివరించారు. బస్తీ దవాఖాన వద్ద పవర్‌బోరుకు మరమ్మత్తులు చేయించామని,కమ్యునిటీహాల్ పైభాగంలో లైట్లు వేయించామని,8 ప్రాంతాల్లో వీధిదీపాలు,ఫ్లడ్‌లైట్లు ఏర్పాటు చేశానని అన్నారు. 24గంటల పాటు బస్తీలో ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటానన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబపాలన తప్ప ప్రజాస్వామ్యం అమలు కావడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో బిజెపి ముషీరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ రమేశ్‌రామ్, ప్రజాగోస బిజెపి భరోసా సబ్ డివిజన్ ఇంచార్జ్ ఎం.ఉమేశ్, డివిజన్ బిజెపి అధ్యక్షుడు రత్నాసాయిచంద్, బిజెపి మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీపద్మజ, యాదగిరిగౌడ్, శ్రీకాంత్, చిన్నా, పిఎన్.రావు, నవీన్, సూరి, జేడీ.రాజు, కుమార్, లక్ష్మణ్‌యాదవ్, బాలస్వామి, సాయితరుణ్, సత్తిరెడ్డి, మహమూద్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని విద్యుత్ ఉద్యోగుల నిరసన



న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్న నార్సింగిలోని విద్యుత్ డిఇ కార్యాలయంలో నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

నార్సింగి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ విద్యుత్ ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం ఆదేశాల మేరకు శుక్రవారం నార్సింగి, ఇబ్రహీంభాగ్ విద్యుత్ డి కార్యాలయాలలో పని చేస్తున్న ఎలక్ట్రికల్ రెవెన్యూ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను తెలిపారు. 1.ఏప్రిల్ 2022 నుంచి రావాల్సిన నఊతన వేతనాలపై పిఆర్సీ వేసి ఏడాది కావస్తున్నా స్పష్టత లేదని నిరసనలో పాల్గొన్న ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తొలి రోజు యాజమాన్యంకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే పీఆర్‌సి ఉద్యమంను ఉధృతం చేస్తామని, ఉద్యమం సమయంలో విద్యుత్ సరఫరాలో ఏమైన ఇబ్బందులు తలెత్తితే ప్రభుత్వమే బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగుల 1104యూనియన్ ప్రతినిధులు పరబ్రహ్మ మూర్తి, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ రాజు, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్లు వెంకటేష్, స్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలతో మన దేశానికి పేరు తేవాలి

బీజేవైఎం నగర అధ్యక్షులు శివాజీ మద్దూరి



అథ్లెటిక్స్‌ను ప్రారంభిస్తున్న బీజేవైఎం, బీజేపీ నాయకులు

ధర్నాచౌక్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త: క్రీడలతో మన దేశానికి పేరు తెచ్చే విధంగా యువత కృషి చేయాలని బీజేవైఎం నగర అధ్యక్షులు శివాజీ మద్దూరి పిలుపునిచ్చారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి నేతృత్వంలో దోమలగూడలోని వ్యాయామ కళాశాలలో కొనసాగుతున్న ఖేలో ఇండియా జీతో భారత్ క్రీడోత్సవాలలో భాగంగా అథ్లెటిక్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ యువత చాలా ఉత్సాహంగా క్రీడలలో పాల్గొంటున్నారని, వారికి సరియైన ప్రోత్సాహం ఉంటే మరింత రాణిస్తారని అన్నారు. 100 మీటర్స్, 200 మీటర్స్, 800 మీటర్స్ రన్నింగ్‌లో 220 మంది క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను కనబరిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ రమేష్‌రాం, బీజేవైఎం నాయకులు రాజుపూస, నగర మాజీ అధ్యక్షులు ఏ.వినయ్‌కుమార్, బీజేపీ నాయకులు ఎం.నవీన్‌గౌడ్, వెంకటేష్, బీజేవైఎం నాయకులు అరుణ్‌కుమార్, అనిల్, చంద్రశేఖర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ నియోజకవర్గానికి నిధులు తేవడంతో మంత్రి మల్లారెడ్డి విఫలమయ్యారు

టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్

మేడ్చల్, ఫిబ్రవరి 24. ప్రభాతవార్త : నియోజకవర్గానికి నిధులు తేలేక, అభివృద్ధి చేయడంలో మంత్రి మల్లారెడ్డి పూర్తిగా విఫలమయ్యారని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నాడు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటి పరిధిలోని మైసమ్మగూడలో శుక్రవారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో యాత్రను వజ్రేష్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు, అమరుల త్యాగాలను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఇస్తే తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని అన్నాడు. అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారిందని, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి క్యాబినేట్ మంత్రిగా ఉన్నా నియోజకవర్గానికి నిధుల తేవడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించాడు.

## ఉద్యమకారుల భవిష్యత్తు కోసం 'ఉద్యమకారుల కార్పొరేషన్' ఏర్పాటు చేయాలి

తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర సమావేశం



శుక్రవారం తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర సమావేశం నిర్వహించిన దృశ్యం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: తెలంగాణ అమరవీరుల కుటుంబాల ఉద్యమకారుల భవిష్యత్తు కోసం తక్షణమే 'ఉద్యమకారుల కార్పొరేషన్' ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర సమావేశం డిమాండ్ చేసింది. శుక్రవారం చిక్కడపల్లిలోని వేదిక రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల అధ్యక్షులు, రాష్ట్రకార్యవర్గ సభ్యులు అభిప్రాయపడింది. ఈ సమావేశంలో గౌరవ సలహాదారులు తుమ్మల ప్రఫుల్‌రాంరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పి.తుల్జారెడ్డి, రాష్ట్ర మీడియా ఇంచార్జ్ అనంతుల మధు, ఉపాధ్యక్షుడు బుస్స వెంకన్న, శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, మోదుగు సూర్యకిరణ్, కోయ వెంకటనారాయణ, మెరుగు పుల్లయ్య, డాక్టర్ రమాశంకర్, షేక్ నబి, వెంకటరెడ్డి, అఫ్జల్ మియా, అధికార ప్రతినిధి పోనుగోటి సంపత్, సిరిసిల్ల, ఖమ్మం, జిల్లా అధ్యక్షులు విష్ణుప్రసాద్, మాదాసు శ్రీనివాస్, పెద్దపల్లి రాంచందర్‌గౌడ్, తోట వెంకటనారాయణ, వి.వెంకన్న, వర్తియా రాజేశ్, అంగడి భిక్షం తదితరులు పాల్గొన్నారు. ఖతెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉరికొయ్యలను ముద్దాడిన అమరవీరులు, అగ్నికి ఆహుతైన వీరుల త్యాగాలను పాలకవర్గాలు మర్చిపోవడం శోచనీయమని అమరవీరుల కుటుంబాలతో మమేకమై, తమ బిడ్డల త్యాగాలకు ఫలితం ఏదని ప్రశ్నించాల్సిన సమయం ఆసన్నమైందని సమావేశం అభిప్రాయపడింది. తాత్కాలికంగా తీసుకునే ఫించన్‌ల కోసమో, యూరియా ఎగొట్టి ఇచ్చే రైతుబంధు కోసమో కాదని, నీళ్ళు, నిధులు, నియామకాలు కావాలి, తెలంగాణ పచ్చని తెలంగాణ కావాలని ప్రాణత్యాగాలు చేసిన వారిని మరిచిపోయారని అన్నారు. అమరుల ఆశయాలను తుంగలో తొక్కి, సీమాంధ్ర రాజకీకులను పీఠాలెక్కించి, కాంట్రాక్టులన్నీ సీమాంధ్ర పెట్టుబడిదారులకు అప్పజెప్పారని, ఈ పాలకవర్గానికి ఒకరోజైనా శ్రీకాంతాచారి, ఓ యాదయ్య ఎందుకు గుర్తుకు రావడం లేవట్లేదని ప్రశ్నించారు. తెలంగాణ పదం ఉచ్చరించడానికి, అమరులు అనే పదం వినడానికి కూడా కెసిఆర్, ఆయన అనుచరులు ఇష్టపడడం లేదని అన్నారు. పోరాడితే పోయేదేమి లేదని, అమరుల ఆశయాలను సాధించడం మనముందున్న కర్తవ్యమని పేర్కొన్నారు.

## ఉపాధి హామీ పనులపై సందర్శించి ఆరా తీసిన జిల్లా అదనపు కలెక్టర్

శామీర్‌పేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : మూడుచింతలపల్లి, శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయాలను జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య శుక్రవారం సందర్శించారు. ఆయా మండలాల్లో చేపట్టిన, చేపడుతున్న జాతీయ ఉపాధి హామీ పనుల వివరాలు, చేపడుతున్న కార్యక్రమాలను తెలుసుకుని పరిశీలించటానికి మూడుచింతలపల్లి మండల పరిషత్ కార్యాలయంను, శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య సందర్శించారు. శుక్రవారం మూడుచింతలపల్లి ఎంపిడిఓ కార్యాలయంను ఆయన సందర్శించి జాతీయ ఉపాధి హామీ పథకం పనుల గురించి, కూలీల పనితీరు, పలు విషయాలపై అధికారులతో సమీక్షించారు. ఇన్‌చార్జి ఎంపిడిఓ,ఎంపిఓ బి.రవి, ఇజిఎస్ పనుల ఇన్‌చార్జి సూర్య లు మండలంలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న ఎన్ఆర్ఇజిఎస్ పనుల గురించి వివరించారు. ఆ తరువాత జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య కొల్తూర్ గ్రామంలోని నర్సరీని సందర్శించి పరిశీలించినట్లు తెలిపారు. ఎన్ఆర్ఇజిఎస్ పనుల గురించి ఆరా తీశారు. దీనిలో ఇన్‌చార్జి ఎంపిడిఓ బి.రవితో పాటు ఇజిఎస్ సూర్య, గ్రామ సర్పంచు ఎస్.శిల్పయాదగిరి, కార్యదర్శి శ్వేత, పలువురు పాల్గొన్నారు. ఆ తరువాత శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయాన్ని ఆయన సందర్శించి ఎన్ఆర్ఇజిఎస్ పనుల వివరాల గురించి శామీర్‌పేట ఎంపిడిఓ జి.వాణిని, ఎన్ఆర్ఇజిఎస్ పనుల సూర్యను అడిగి తెలుసుకుని కంప్యూటర్‌లో పనుల వివరాలను ఆయన పరిశీలించారు. వివిధ గ్రామాల్లో జరుగుతున్న పనులపై ఆయన ఆరా తీశారు.


CLASSIFIEDS
వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, NATTA SAVITHRI, R/o. H.No. 152, Spring Woods, Praneeth Nagar, Shambhupur, Cyberabad, T.S, changed my name as SHAMILY HARIDAS W/o. RAJESHWAR HARIDAS.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

IN THE COURT OF THE HON'BLE Vth SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT : HYDERABAD
O.S. No. 729 OF 2021

Between:
**Smt. Neeharika Patnam** ...Plaintiff
And
**Mr. Meiyur Vittal Rao Selvaraj and Others** ...Defendants

To,
1. **Mr. Meiyur Vittal Rao Selvaraj,** S/o M. Vittal, Age: 52 years, Occupation: Business, R/o Flat No.101, 1st Floor, Shriven Sivam Apartments, MCH No.H.No.2-1-74, Nallakunta, Hyderabad.
2. **Mrs. Sangeetha Selvaraj,** W/o Meiyur Vittal Rao Selvaraj, Occupation: Business, R/o Flat No.101, 1st Floor, Shriven Sivam Apartments, MCH No.H.No.2-1-74, Nallakunta, Hyderabad.

Sir/Madam
Please take notice that the Plaintiff filed the above suit OS.729 of 2021 for Suit for Specific performance of the agreement of sale. The above case is posted on **06.03.2023** for your appearance before **THE COURT OF THE HON'BLE Vth SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT:: HYDERABAD.** You are informed to appear on said date **06.03.2023 at 10.30 A.M.** either in person or through an advocate otherwise the matter will be decided exparte.

(By Order of the Hon'ble Court)
**M/s. K.B. RAMANNA DORA**
**K. MADHAVI**
**V. SUNITHA**
**Advocates**
Flat No.406, Windsor Plaza, Nallakunta, Hyderabad.
**Cell: 9849567667, 8639129883.**
**Counsel for Plaintiff**

SUMMONS IN A SUMMARY SUIT
IN THE COURT OF THE HON'BLE VI ADDL. JUNIOR CIVIL JUDGE, R.R. DIST. AT L.B. NAGAR
Order 37 Rule 2 (2) of C.P.C.
O.S. No. 1446 of 2022

BETWEEN :
**Preetam Jaju** ...PLAINTIFF
AND
**V.M.R. Infra** Rep. by its Prop. **Mahender Reddy Votti** ...DEFENDANT

To, **V.M.R. Infra** Rep. by its Prop. **Mahender Reddy Votti,** S/o. not known to the Plaintiff, Age: Major, Occ: Business, With its Office at Premises No. 3-14-117/D, Plot No. 39, Road No. 2, Vivekanandanagar, Mansoorabad, L.B. Nagar, R.R. Dist. Telangana – 68.

WHEREAS the Plaintiff has instituted a suit against you under Order XXXVII of the Code of Civil Procedure, 1908, for Rs.6,17,000/- and interest, you are hereby summoned to cause an appearance to be entered for you, within ten days from the service hereof by way of this Publication, in default hereof the plaintiff will be entitled, after the expiration of the said period of ten days, to obtain a decree for any sum not exceeding the sum of Rs.6,17,000/- and the sum of Rs.25,000/- for costs, together with such interest, if any, as the Court may order.
If you cause an appearance to be entered for you, the plaintiff will thereafter serve upon you a summons for judgment at the hearing of which you will be entitle to move the Court for leave to defend the suit. Leave to defend may be obtained if you satisfy the Court by affidavit or otherwise that there is defence to the suit on the merits or that it is reasonable that you should be allowed to defend.

(By the Orders of the Hon'ble Court.)
**B. SANJAY KUMAR SAXENA,**
**B. ANJANI SAXENA,**
**B. ASHUTOSH CHANDRA SAXENA**
**Advocates**
SAXENA HOUSE, #23-6-789 TO 791, NEAR SUDHA CINEPOLIS, C. BELA, HYD-065, MOBILE NO: **95056 90999**

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL FAMILY JUDGE: FAMILY COURT AT: HYDERABAD
O.P. No. 1582 of 2021

BETWEEN:
**Mrs. Upasana Sharma**
W/o Praveen Kumar Sharma
D/o Sri Parmeshwar Dayal Sharma,
Aged 41 years, Occ: Nil, R/o H.No. 8-2-310/A-17, Road No.14, Banjara Hills, Hyderabad, T.S.
...PETITIONER
AND
**Mr. Praveen Kumar Sharma**
S/o Mr. Prem Kumar Sharma,
Aged 43 years, Occ: Service,
R/at Flat No.202, 3rd Floor, Sharda Residency, P.No.3-4-222, Kachiguda, Hyderabad, T.S.
...RESPONDENT

To,
**Mr. Praveen Kumar Sharma** S/o Mr. Prem Kumar Sharma, R/at Flat No. 202, 3rd Floor, Sharda Residency, P.No. 3-4-222, Kachiguda, Hyderabad, T.S.
Please take notice that the petitioner has filed suit for divorce against you on the file of Hon'ble Principal Family Judge, Family Court vide O.P.No.1548 of 2021. The said O.P. is stand posted to 13.04.2023 for your appearance, counter or to put you objection if any. If you fails to appear before the Hon'ble Court that day the matter shall be decided in your absence. This is for your information.

By Order of Court
**M.K. Sharma**
**Shruti Vora**
**Harsh Raj Purohit**
**Advocates**
4-4-834, Sultan Bazar, Hyderabad.

IN THE COURT OF THE HON'BLE X ADDL. DISTRICT JUDGE RANGA REDDY AT: L.B.NAGAR
I.A.No.266 of 2022
And
I.A.No.267 of 2022
In
O.S.No.299/2010

Between:
**Mohd. Laiq** S/o Wali Mohd. Aged 38 years, Occ: Business, R/o Niyaz Khana, King Kothi, Hyderabad. **...Petitioner/Plaintiff**
And
**Shabaz Khan** S/o Sardar Khan, Aged about 35 years, Occ: Business, R/o H.No.9-4-134/A/3, Aruna Colony, Toli Choki, Hyderabad, T.S.
**...Respondent/Defendant**

The petitioner filed two application under 5 of limitation Act to condone delay and I.A.No.267 of 2022 under Order 9 Rule 4 to condone the delay in filing the Petition to restore the suit to its original number in O.S.No.299 of 2010 before this Honourable Court. You hereby informed that the said application is posted for your appearance on **28.02.2023 at 10.30** AM before this Honourable Court. If you fail to appear before this Honourable Court the matter will be decided as per law.

(BY ORDER OF THIS HONOURBLE COURT)
**Sd/- Mohammed Abdul Hai**
D.No.21-1-1013, Rikab Gunj, Hyderabad-02. Cell: **9949090702**
**Counsel for Petitioner/Plaintiff**

# కాపు కాస్తున్న కుక్కలు - దాడి చేసిన చోటే కుక్కలు

## అధికారుల నిర్లక్ష్య ధోరణికి నిలువెత్తు నిదర్శనం

## బిక్కుబిక్కుమంటున్న చిన్నారులు, విద్యార్థుల తల్లిదండ్రులు

## అసలు కుక్కలే లేవంటున్న వెటర్నరీ అధికారులు



ఇంటి ముందు తిష్ట వేసిన కుక్కలు

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** చిన్న బాలుడిని వెంబడించి కరిసిన కుక్కలు మళ్లీ అదే చోట గుంపులుగా తిష్ట వేశాయి. గత వారం రోజులుగా నగరంలో గుంపులు గుంపులుగా ఉన్న కుక్కలు చిన్నారులపై దాడులకు పాల్పడుతున్నాయి. ఈ దాడులలో అంబర్‌పేటకు చెందిన ఓ చిన్నారి మృతి చెందగా ఇప్పటికే చాలామంది చిన్నారులు తీవ్ర గాయాలపాలయ్యారు. కొత్తపేటడివిజన్ మారుతినగర్‌లో 4రోజుల క్రితం పరిమళ క్లాసిక అపార్ట్మెంట్లో వాచ్మాన్‌గా పనిచేసే భాగ్యలక్ష్మి బాలు దంపతుల కొడుకు రిషి(4)ని వెంబడించి కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన విషయం విధితమే. పరిమళ క్లాసికాకు ఎదురుగా ఉన్న మరో అపార్ట్మెంట్లో నివసించేవారు ప్రతిరోజు ఇంట్లో మిగిలిన, పాసిపోయిన పదార్థాలను అపార్ట్మెంట్ ముందు పెట్టడంతో ఈ కాలనీలో కుక్కల బెడద రోజురోజుకు తీవ్రరూపం దాలుస్తుంది. ఆహారపదార్థాలు పెట్టవద్దని గత ఆరు నెలలుగా వారికి ఎన్నిసార్లు చెప్పినప్పటికీ పట్టించుకోకపోగా మా ఇష్టం పెడతాం, కుక్కలను ఏమైనా అంటే పోలీస్ కేసు పెడతామని దబాయిస్తున్నారు. అనిమల్ లవర్స్ మంటూ బాధితుడు రిషి తల్లిదండ్రులపైనే వారు దాడికి ప్రయత్నించారు. ఇంత జరుగుతున్న జీహెచ్ఎంసి వెటర్నరీశాఖ, పోలీసులు కనీసం ఇటువైపు తొంగి చూడకపోవడం వారి పనితనానికి నిదర్శనం. ఓవైపు చిన్నారుల ప్రాణాలుపోతున్న వాటిని లెక్కచేయకుండా తిను పదార్థాలను ఏర్పాటు చేస్తున్న వారి పట్ల కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి కుక్కలను పట్టుకోవడం దాడులకు పాల్పడకుండా వాటిని నిర్మూలించే విషయంలో ఎటువంటి చర్యలు తీసుకోలేదనడానికి రుషిని వెంబడించి గాయపరిచిన చోటే కుక్కలు గుంపులుగా ఉండటమే అందుకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు. పట్టుకున్న కుక్కలను పైసలు తీసుకుని వదిలేసిన సిబ్బంది తీరుకూడా వారి పనితనాన్ని బట్టబయలు చేస్తోంది. కాలనీ వెంట ప్రయాణించే చిన్నారులు, మహిళలు, ద్విచక్రవాహనదారుల పరిస్థితి వీధికుక్కల కారణంగా దయనీయంగా తయారైంది. స్కూలుకు వెళ్లి వచ్చే విద్యార్థులు ఇంటికి వచ్చేవరకు తల్లిదండ్రులు బిక్కుబిక్కు మన పరిస్థితులు నెలకొన్నాయి. ఇంత ప్రమాదకర పరిస్థితులు ఉన్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు తమ నిర్లక్ష్యాన్ని మాత్రం విడకపోవడం వల్ల కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మేయర్ విజయలక్ష్మి పత్రికా ప్రకటన చేసి వదిలేసారని క్షేత్ర స్థాయిలో మాత్రం ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పరిస్థితిని సమీక్షించి వీధి కుక్కల భారి నుంచి కాపాడాలని కోరుతున్నారు.

## ధర్మరక్షణకు భక్తి మార్గం యోగకరం : ఏసిపి వెంకట్‌రెడ్డి



విజయ దుర్గామాత ఆలయంలో పూజలు నిర్వహించిన ఏసీపీ వెంకట్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ సీతారాం..

**కుషాయిగూడ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** సమాజంలో ధర్మ రక్షణకు భక్తి మార్గం ఎంతో యోగకరమని కుషాయిగూడ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ వై.వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్, జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జై జవాన్ కాలనీలో 200 సంవత్సరాల ప్రాచీన చరిత్ర గల మహిమాన్విత శ్రీ విజయ దుర్గ మల్లేశ్వర స్వామి ఆలయంలో ఆయన జవహర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ సీతారాంతో కలిసి పూజలలో పాల్గొన్నారు. ఏసీబీ వెంకట్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ సీతారామ్‌లకు ఆలయ కమిటీ, అర్చక బృందం ఘన స్వాగతం పలికి మహా ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాలు ఎంతగా అభివృద్ధి చెందుతుంటే అంతకు మించి అధికసంఖ్యలో భక్తులు ఉన్నట్లుగా భావించాలన్నారు. భక్తులు పెరగడంద్వారా ధార్మిక లక్షణాలుగల వ్యక్తులు పెరుగుతారన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చీఫ్ అడ్వైజర్ వడ్లోజు జ్యోతిర్మయాచారి, కమిటీ ప్రధాన కార్యదర్శి పత్రి శ్రీనాథ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉపేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీహరి, పుల్లారెడ్డి, లోకేశ్వర్‌రెడ్డి, నూతన గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి విజయ్‌గౌడ్, ఎస్పీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రయ్య,,ఆలయ అర్చకులు సాయి కిరణ్ శర్మ, సాయి కృష్ణ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత : ఎమ్మెల్సీ నారాయణరెడ్డి



లబ్దిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్సీ నారాయణరెడ్డి

**మలక్‌పేట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** ప్రజల ఆరోగ్య సంరక్షణకోసం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. మలక్‌పేటలోని ఆయననివాసంలో జరిగిన కార్యక్రమంలో సిఎం సహాయ నిధినుండి మంజూరైన చెక్కులను ఆయన లబ్దిదారులకు అందజేశారు. చెన్నకేశవులుగౌడ్‌కు రూ. 40 వేలు, పెద్ద యాదయ్యకు రూ. లక్షా 16 వేలు, శ్రీనుకు రూ. 32 వేలు, పంత్యానాయక్‌కు రూ. 26 వేల రూపాయలకు చెక్కులను వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం సహాయనిధి ద్వారా పేదలకు మెరుగైన వైద్య సేవలు లభ్యమవుతున్నాయన్నారు. ప్రజలకోసం సిఎం కెసిఆర్ పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి అభ్యున్నతికోసం కృషి చేస్తున్నారని అన్నారు.

## బాలాపూర్ ఆరోగ్య కేంద్రం ఎదుట ఆశా వర్కర్ల ధర్నా



ఆందోళన చేస్తున్న ఆశా వర్కర్లు

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని లెనిన్‌నగర్‌లోనున్న బాలాపూర్ పట్టణ ఆరోగ్య కేంద్రం ఎదుట శుక్రవారం ఆశా వర్కర్లు ధర్నా నిర్వహించారు. విధి నిర్వహణలో భాగంగా గురువారం ఆటోల్లో వెళ్తుండగా పలువురు ఆశా వర్కర్లు ప్రమాదానికి గురై తీవ్ర ఇబ్బందులు పడ్డ నేపథ్యంలో శు క్రవారం పలువురు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు అక్కడ బైఠాయించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆశావర్కర్లను ఎవరూ పట్టించుకోవడం లేదనీ తమది వెట్టి చాకిరీ అయ్యిందని వారు ఆవేదన వ్యక్తంచేశారు. కనీసం తమకు ఇఎస్ఐ సదుపాయం కూడా లేదని వారు అసహనం వ్యక్తం చేశారు. తమకంటే పారిశుధ్య కార్మికులు, కూలీలే నయమని వారన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను తీర్చాలని వారు కోరారు.

## కెసిఆర్ నుంచి తెలంగాణను కాపాడుకోవాలి : శ్రీవాణి



సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్లు శ్రీవాణి, మధుసూదన్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిన ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడుకోవాలని సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్‌కుమార్ పేర్కొన్నారు. ప్రజా గోస బీజేపీ భరోసా బిజెపి చేపట్టిన శక్తి కేంద్రాల కార్నర్ మీటింగ్ శ్రీనివాసకాలనీ ఫేస్-1లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో మూర్ఖుడు కేసీఆర్ రాజ్యమేలు తున్నాడని ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణని అభివృద్ధికి దూరం చేస్తున్నా కెసిఆర్‌నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ సమావేశంలో చంపాపేట్ కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి, మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఆరుట్ల సురేష్, శక్తి కేంద్రం ఇంచార్జ్ నిఖిల్, బూత్ అధ్యక్షులు ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి : రాధ

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** అభివృద్ధి పనుల విషయంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఆర్కేపురం డివిజన్ కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి సూచించారు. ఆర్కేపురం డివిజన్ టెలిఫోన్‌కాలనీ మెయిన్ సర్కిల్ దగ్గర రోడ్డు గుంతలుగా మారడంతో నూతనంగా రోడ్డు నిర్మిస్తున్నారు. కార్పొరేటర్ నిర్మాణం పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కిరాణ దుకాణ మహిళను కత్తితో బెదిరించి చోరీ...

**హయత్‌నగర్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** కిరాణా దుకాణంలో కత్తితో మహిళను బెదిరించి గొలుసుతో పాటు 5వేల నగదును లాక్కుని పరారయిన సంఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, బాధిత మహిళ కథనం ప్రకారం వివరాలు... మన్సూరాబాద్ డివిజన్ ఎల్లారెడ్డి కాలనీలో స్వర్ణలత అనే మహిళ కిరాణ దుకాణాన్ని నిర్వహిస్తోంది. శుక్రవారం మధ్యాహ్నం బైక్‌వచ్చిన ఇద్దరు దుండగులు ఆమెను కత్తితో బెదిరించి మెడలోని బంగారు గొలుసును, కౌంటర్‌లోని సుమారు 5వేల రూపాయల నగదును లాక్కుని పరారయ్యారు. ఆమె వెంటనే కేకలు వేస్తూ బయటకు వచ్చింది. వారు బైక్‌పై వెళ్తుండగా జారి పడిన గొలుసు తిరిగి ఆమెకు దొరికింది. కాగా అది రోల్డుగోల్డు గొలుసని పోలీసులు చెబుతున్నారు. మహిళ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను పట్టుకోవడానికి యత్నిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## పోలీసుల దాష్టీకానికి బలైన ఖదీర్ కుటుంబాన్ని ఆదుకోవాలి




ఆందోళన చేస్తున్న బిఎస్‌పి అధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** మెదక్ జిల్లాలో పోలీసుల దాష్టికానికి బలైన మహ్మద్ ఖదీర్ కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని మహేశ్వరం నియోజకవర్గ బిఎస్‌పి అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బాలాపూర్ చౌరస్తాలో బిఎస్‌పి ఆధ్వర్యంలో ఖదీర్‌కు నివాళులర్పించిన అనంతరం అక్కడ కొద్ది సేపు బిఎస్‌పి నాయకులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఖదీర్‌ది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని ఆరోపించారు. ఖదీర్ మృతితో ఆయన కుటుంబం రోడ్డున పడిందనీ ఈ మేరకు రూ.కోటి నష్టపరిహారం ఆ కుటుంబానికి ఇవ్వాలనీ అదే విధంగా డబుల్ బెడ్ రూం ఇల్లు, ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాసరి కిరణ్, ఇందుమతి, కృష్ణ, చెరుకూరి శ్రీకాంత్, యాంజాల వినోద్, గుడ్ల జ్ఞానేశ్వర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## విజయ డెయిరీలో దోమల సమస్యల పరిష్కారం కోసం వినతి



వినతిపత్రాన్ని తీసుకుంటున్న డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డి

**తార్నాక, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** లాలాపేట్‌లోని విజయ డెయిరీలో దోమల సమస్య విపరీతంగా ఉందని వాటి పరిష్కారంకోసం చర్యలు తీసుకోవాలని కోరుతూ నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి కి డెయిరీ అధికారులు వినతిపత్రాన్ని అందజేశారు. దోమలపరిష్కారంకోసం ఎంటమాలజీ విభాగం చేపడుతున్న ఫాగింగ్‌ను డెయిరీలో చేయించాలని డిప్యూటీ మేయర్‌ను కోరారు. అందుకు వారు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్ రావుతదితరులు పాల్గొన్నారు.

## ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను పూర్తి చేస్తాం : కొప్పుల



సీసీ రోడ్డు పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ నర్సింహారెడ్డి

**హయత్‌నగర్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను పూర్తిచేసి డివిజన్‌లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తున్నానని జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని ప్రగతినగర్‌లో కొనసాగుతున్న సీసీరోడ్డు పనులను ఆయన శుక్రవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా కాలనీలు విస్తరిస్తున్నాయని ఆయా కాలనీలలో సమస్యల తీవ్రతను బట్టి నిధులను కేటాయించి అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నట్లు వివరించారు. అంజలిరెసిడెన్సీతోపాటు సమీపకాలనీలలో మిగిలిన భూగర్భ డ్రైనేజీ, త్రాగునీటి పైప్‌లైన్ పనులను త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు వినోద్‌కుమార్, శంకర్‌గౌడ్, సురేందర్‌రెడ్డి, రామారావు, వెంకటేష్ పాల్గొన్నారు.

## బిజేపీకి రోజురోజుకు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి విజయరామారావు

**నాచారం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** బిజేపీకి రోజురోజుకు ప్రజల్లో ఆదరణపెరుగుతుందని మాజీ మంత్రి, బీజేపీ ఉపాధ్యక్షులు డా.విజయరామారావు పేర్కొన్నారు. బిజేపీ అదిష్టానం పిలుపుమేరకు శ్యామ్‌ప్రసాద్‌ముఖర్జీ శక్తి కేంద్రం ఇంచార్జీ పాదం వెంకటేష్ ఆధ్వర్యంలో నాచారంలో బిజెపి భరోసా స్ట్రీట్ కార్నర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరై మాజీ మంత్రి విజయ రామారావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో బూత్ అధ్యక్షులు సాయిగౌడ్, రవికాంత్, నిర్మల, డివిజన్ అధ్యక్షులు ప్రకాష్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రాగిరి మోహన్‌రెడ్డి, కన్వీనర్ అనితా రెడ్డి, గందమల్ల గోపి, చంద్రమౌళి, రాజిరెడ్డి, గోపి, ఉదయ్ కిరణ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, అమర్, యోగేశ్వర్ రెడ్డి, ఎడ్ల మహేష్, కృష్ణ గౌడ్, శేఖర్, మంజువాని, జ్యోతి రెడ్డి, అరుణతో పాటు పలువురు పాల్గొన్నారు.

## విద్యార్థులు ట్రాఫిక్‌పై అవగాహన పెంపొందించుకోవాలి : ఎసిపి



విద్యార్థు లకు అవగాహన కల్పిస్తున్న ఎసిపి శంకర్‌రాజు

**మలక్‌పేట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులు అవగాహనపెంపొందించుకోవాలని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఎసిపి జి.శంకర్‌రాజు పేర్కొన్నారు. దిల్‌సుక్‌నగర్ నోబుల్ డిగ్రీ కళాశాలలో ట్రాఫిక్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఐక్యతతో ఉండాలని, సమయాన్ని వృధాచేసుకోవద్దన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలను ఆయన నివృత్తి చేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ భాస్కర్, బేగంపేట ట్రైనింగ్ సిబ్బంది మాజిద్‌ఖాన్, చిరంజీవి, ఇంఛార్జి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మీర్‌పేట్ కార్పొరేషన్‌లో వీధి కుక్కల బెడద నివారణకు చర్యలు : కమిషనర్ నాగేశ్వర్‌రావు

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో వీధి కుక్కల బెడదను నివారించడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని కమీషనర్ చిట్టి నాగేశ్వర్‌రావు తెలిపారు. నగరంలో వీధి కుక్కల దాడిలో ఓ బాలుడు దుర్మరణం పాలైన నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు మీర్‌పేట్ కార్పొరేషన్‌లో వీధి కుక్కల నియంత్రణపై దృష్టి సారించామని అన్నారు. ఇందులో భాగంగా కార్పొరేషన్‌లో వీధి కుక్కలకు స్టెరిలైజేషన్‌తో పాటు యాంటీ రేబిస్ టీకాలు చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించామని ఆయన వెల్లడించారు. ఇందుకు కార్యాచరణ ప్రణాళికతో ఏర్పాటు చేయడం జరుగుతున్నదని అన్నారు. అయితే ఏ ప్రాంతంలోనైనా కుక్కల బెడద ఉంటే మున్సిపల్ సిటిజన్ సేవాసెంటర్‌లో ఫిర్యాదు చేయాలనీ అదేవిధంగా మున్సిపల్ కార్పొరేషన్ సానిటరీ ఇన్స్‌పెక్టర్ ఫోన్ 9963586496, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ ఫోన్ 779922257లకు సమాచారం అందించాలని కమీషనర్ సూచించారు.

## ప్రజా సమస్యలు పట్టించుకోని ప్రభుత్వం : ఎన్వీఎస్ఎస్




ఉప్పల్‌లో జరిగిన ప్రజా గోస, బిజెపి భరోసా కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తదితరులు

**ఉప్పల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** ఉప్పల్ నియోజకవర్గంలో గతంలో తాను చేసిన అభివృద్ధి తప్పా, ప్రస్తుత పాలకులు ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఉప్పల్ కచ్చేరి స్కూల్ వద్ద శక్తి కేంద్రం ఇంచార్జీ రావుల బాలకృష్ణగౌడ్ ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వం స్పందించడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం పేదలపై పన్నుల భారం మోపిందని, కుటుంబ పాలనను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై పోరాడేందుకు ప్రతి కార్యకర్త ముందుకురావాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ గొరిగె కృష్ణ, మహంకాళి లక్ష్మణ్, రెడ్డిగారి దేవేందర్‌రెడ్డి, డా.ఎం. శిల్పారెడ్డి, బింగి దశరథ్‌గౌడ్, వర్కల రాజేందర్‌గౌడ్, మార్నేని పణీందర్, సింగారం కార్తీక్, తీగ విఠల్‌రావు, మీసాల జంగయ్య, దువ్వల రమేష్, బూత్ అధ్యక్షుడు ప్రసాద్, ఉప్పు శంకర్‌గుప్త, ఎం.శ్రీనివాస్, ఎం.పద్మ, శ్రీరామ్‌జ్యోతి, మేనక, అనిత, నవీన్‌గౌడ్, విజయ్, అఖిలేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చిలుకానగర్ కాంగ్రెస్ మైనార్టీసెల్ కమిటి ఎన్నిక



నియామక పత్రాలు అందుకుంటున్న చిలుకానగర్ డివిజన్ మైనార్టీసెల్ నేతలు, ఇతర నాయకులు

**ఉప్పల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** చిలుకానగర్ డివిజన్ మైనార్టీసెల్ కమిటి కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు మందముల్ల పరమేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు డివిజన్ అధ్యక్షుడు కొంపల్లి బాలరాజు ఆధ్వర్యంలో కమిటిని ఎన్నుకుంటూ తీర్మానించారు. చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ కమిటి అధ్యక్షునిగా షేక్ మొయినుద్దీన్, వర్కింగ్ ప్రసిడెంట్‌గా ఎం.డి.షబ్బీర్, ఉపాధ్యక్షులుగా మహ్మద్ అల్తాఫ్, అఫ్రోజ్ అన్సారీ, ప్రధానకార్యదర్శిగా షేక్ ఇమ్రాన్, సంయుక్త కార్యదర్శులుగా ఎం.డి.అబ్దుల్ రహమాన్, ఎండి.ఇర్షద్ హుస్సేన్, కార్యనిర్వహక కార్యదర్శిగా ఎస్‌డి సజ్జాద్, షేక్ మహ్మద్, కార్యదర్శిగా ఎం.డి.మహబూబ్, మహ్మద్ షరీఫ్, సయ్యద్ సిరాజ్‌లను ఎన్నుకున్నట్లు కమిటి నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేత మంచాల రఘు తదితరులు పాల్గొన్నారు.

## నిధులు కేటాయించిన ఎంపి రంజిత్‌రెడ్డికి నాయకుల సన్మానం



ఎంపి రంజిత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్న నాయకులు

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** జల్‌పల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి చేవెళ్ళ పార్లమెంట్ సభ్యుడు గడ్డం రంజిత్‌రెడ్డి నిధులు కేటాయించి సహకరించడంపై బిఆర్ఎస్ నాయకులు, పహాడీషరీఫ్ మహ్మదీయకాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం 13వ వార్డు బిఆర్ఎస్ ఇంఛార్జి పందెం కొండల్‌యాదవ్‌ఆధ్వర్యంలో అసోసియేషన్ అధ్యక్షుడు హమీద్‌ఖాన్, మాజీ వార్డు మెంబర్లు ఖదీర్, సూర్యకుమార్‌గౌడ్ తదితరులు ఎంపిని కలిసి సన్మానించి పుష్పగుచ్ఛాన్నిచ్చి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జల్‌పల్లి మున్సిపాలిటీ మున్సిపాలిటీ అభివృద్ధికి ఎంపి రూ.2.87కోట్లు మంజూరు చేయించారనీ అందులో పహాడీ షరీఫ్‌లో సిసిరోడ్డుకురూ.35లక్షలు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విక్రాంత్‌గౌడ్, విశాల్‌గౌడ్, మినాజ్, ఇస్మాయిల్, ఆమెర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయానికి విరాళం అందజేసిన సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి



ఆలయంలో విరాళం అందిస్తున్న సప్పిడి శ్రీనివాస్ రెడ్డి

**కుషాయిగూడ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** ఆలయాల అభ్యున్నతికి తమవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని డాక్టర్ ఏఎస్‌రావు నగర్ డివిజన్ జై జవాన్ కాలనీలోని పురాతన శ్రీ విజయదుర్గా మల్లేశ్వరస్వామి ఆలయంలో జరగనున్న వార్షికోత్సవాలను పురస్కరించుకొని ఆలయానికి ఆయన నగదు విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుషాయిగూడ,కాప్రా, ఎల్లారెడ్డి,గూడా దమ్మాయిగూడ ప్రాంతాల ప్రజలకు ఆరాధ్య దైవమైన శ్రీ విజయదుర్గ అమ్మవారి కైంకర్యం ఎంతో అద్భుతమైనది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చీఫ్ అడ్వైజర్ వడ్లోజు జ్యోతిర్మయాచారి, కమిటీ ప్రధాన కార్యదర్శి పత్రి శ్రీనాథ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉపేందర్ రెడ్డి, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జీఓల పేరుతో ఎమ్మెల్యే కొత్త నాటకాలు: సామ రంగారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న సామ రంగారెడ్డి

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** జీవోల పేరుతో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కొత్త నాటకాలకు తెరలేపుతున్నారని రంగారెడ్డిజిల్లా బిజెపి అధ్యక్షుడు సామ రంగారెడ్డి విమర్శించారు. గడ్డిఅన్నారం డివిజన్‌లో ప్రజాగోస బిజెపి భరోస కార్నర్ మీటింగ్ ఓంకార్, నిర్మలదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిధిగా రంగారెడ్డి హాజరై మాట్లాడుతూ నియోజకవర్గ నిధులను వినియోగించడంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి విఫలమయ్యాడని విమర్శించారు. బీజేపీ కార్పొరేటర్ల విషయంలో ప్రోటోకాల్ పాటించకుండా ఎమ్మెల్యే ఒంటెద్దు పోకడలకు పోతున్నారని, జీహెచ్ఎంసీని దివాళా తీయించిన దగాకోరు ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమన్నారు. రిజిస్ట్రేషన్ సమస్య పరిష్కారం కోసమే అధికార పార్టీలోకి పోయిన ఎమ్మెల్యే అడుగడుగునా అబద్దాలు ప్రచారం చేస్తున్నారన్నారని, సమస్యలు పరిష్కరించకుంటే పదవికి రాజీనామా చేస్తామన్న ఎమ్మెల్యే మునుగోడు ఉపఎన్నిక సమయంలో మోసం చేయడం కోసం తప్పుడు 118జీవోను తీసుకొచ్చారన్నారని అన్నారు. డబుల్‌బెడ్‌రూమ్ విషయంలో కేసీఆర్ ప్రభుత్వం పేదలను వంచించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాన్ని కూడా రాష్ట్ర ప్రజలకు అందకుండా చేసిన దుర్మార్గపు చరిత్ర కేసీఆర్ ప్రభుత్వానిదన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, డివిజన్ బిజెపి అధ్యక్షుడు దాసరి జయప్రకాష్,ప్రధానకార్యదర్శి ఏనుగు శ్రీధర్‌రెడ్డి, ఆనంద్‌కుమార్, రామ్‌రెడ్డి,లక్ష్మిప్రసాద్, శరత్, శివరామ్, సాయివివేక్, తమ్మిశెట్టి వివేక్, శ్రీలక్ష్మి, జయ, కొండూరు లక్ష్మి పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలను ప్రజల్లో ప్రచారం చేయాలి: శంకర్‌రెడ్డి



శక్తి కేంద్రం సమావేశంలో ప్రసంగిస్తున్న కొలన్ శంకర్‌రెడ్డి

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్ర మోడి నాయకత్వంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లో ప్రచారం చేయాలని రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకుడు, సింగిల్ విండో మాజీ చైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని లెనిన్‌నగర్ రైతు బజార్ సమీపంలో కార్పొరేటర్,శక్తికేంద్రం ఇంఛార్జి రాత్లావత్ నీలా రవినాయక్ ఆధ్వర్యంలో ప్రజా గోస బిజెపి భరోసా కార్నర్ మీటింగ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ అధికారంలోకి రాక ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలయ్యారని విమర్శించారు. కెసిఆర్ అవినీతి పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరలో ఉన్నాయని అన్నారు. ఈ సమావేశంలో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు పెండ్యాల నర్సింహ, ఫ్లోర్‌లీడర్ కీసర గోవర్ధన్‌రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి గాజుల మధు, వరికుప్పల బుచ్చిరాములు, చీలంపల్లి రాజశేఖర్, చెవ్వ శ్రవణ్‌కుమార్, జె.దామోదర్‌రెడ్డి, విక్కీ సాగర్, కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**జిల్లెలగూడ మిథిలానగర్‌లో...** జిల్లెలగూడలోని మిథిలా నగర్‌లో శక్తి కేంద్రం ఇంఛార్జి వలభోజు గోపినాథ్, జగన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన బిజెపి కార్నర మీటింగ్‌కు ముఖ్యఅతిథిగా మాజీ ఎంపి, పార్టీ రాష్ట్ర నాయకుడు మదన్ మోహన్‌గుప్త హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశనం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అఖిల భారత గో సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'గో దానం'



గోవును దానంగా ఇస్తున్న అఖిల భారత గో సేవ ఫౌండేషన్

**సైదాబాద్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** అఖిల భారత గో సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైతన్యపురి అయ్యప్ప భక్త సమాజానికి గోవును దానంగా ఇచ్చారు. గుడికో గోమాత కార్యక్రమంలో భాగంగా సైదాబాద్‌కాలనీ రామాలయంగోశాలకు చెందిన గోవర్ధన్‌రెడ్డి సహకారంతో అఖిల భారత గో సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైతన్యపురి అయ్యప్ప భక్త సమాజానికి గోవును దానంగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు బాలకృష్ణ మాట్లాడుతూ దేవాలయాల నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేసుకుంటే అఖిల భారత గో సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోవులను ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. కార్యక్రమంలో చంద్రస్వామి, గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, బొర్ర ప్రవీణ్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆహార పదార్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేయరాదు: కమిషనర్

**హయత్‌నగర్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పరిధిలోని హోటల్ యజమానులు, ప్రభుత్వ, ప్రైవేటు హాస్టల్ నిర్వాహకులు, చిరు వ్యాపారులు వినియోగించిన తరువాత మిగిలిన ఆహార పదార్థాలను మురికి కాలువల్లో పడేయడం, వీధికుక్కలు, పందులకు వేయడం చేయరాదని మున్సిపాలిటీ కమిషనర్ సత్యనారాయణరెడ్డి సూచించారు. ఆహార పదార్థాలను రోడ్లపై వేయడం వల్ల వాటిని తింటున్న వీధికుక్కలు అటుగా వెళ్తున్న వారి వెంట పడుతూ దాడి చేస్తున్నాయని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఆహారాన్ని అవసరం మేరకు తయారు చేసుకోవడం చేయాలని, అనివార్య పరిస్థితుల్లో మిగిలిన ఆహారాన్ని ఇంటి ఆవరణలో గొయ్యి ఏర్పాటుచేసుకుని ఆన్‌సైట్ కంపోస్టింగ్ పద్ధతిలో లభించే ఎరువును ఇంటి ఆవరణలో మొక్కలకు వనియోగించాలని సూచించారు. తద్వారా పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే లక్ష్యంతో మున్సిపాలిటీ చేపడుతున్న చర్యలకు సహకారం అందించాలన్నారు.